జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 339 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర ఋతువు, సూర్యోదయం : 06:41 AM , సూర్యాస్తమయం : 06:25 PM. దిన ఆనందాది యోగము : స్థిర యోగము, ఫలితము: శుభమైన దే కాని జాగ్రత్త అవసరము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఎర్రకోట దాడి వెనుక జైషే హస్తం..

- నవంబర్ 9 నాటి దాడిలో 15 మంది మృతి
- జైషేపై ఐరాస సంచలన నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న మిగతా1 2లో..

## అమెరికా ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు

వాణిజ్య ఒప్పందంపై భారత్ కీలక ప్రకటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై భారత్ కీలక ప్రకటన చేసింది. రెండు దేశాల పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఈ ట్రేడ్ డీల్ జరిగినట్లు వెల్లడించింది. ఈ వాణిజ్య మిగతా 2లో..

## రక్షణ భూముల బదలాయింపు చేయండి

- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో రేవంత్ భేటీ
- గాంధీసరోవర్ ప్రాజెక్ట్ శంకుస్థాపనకు ఆహ్వానం
- రక్షణ భూముల బదలాయింపు చేయాలని వినతి
- మామునూరు ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించండి
- తెలంగాణ ఎయిర్‌పోర్టులకు అనుమతులు ఇవ్వండి
- కేంద్రమంత్రి రామ్మోహన్‌కు సిఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): మూసీ పునరుద్ధరణలో భాగంగా హైదరాబాద్‌లో నిర్మించబోతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు హాజరు కావాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. అలాగే ఈ ప్రాజెక్టుకు అవసరమైన రక్షణ భూములను బదలాయించాలని వేడుకున్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. గురువారం ఉదయం దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఫిబ్రవరి చివరి వారంలో నిర్వహించే గాంధీ సరోవర్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈసా.. మూసీ నదుల సంగమ స్థలంలో కార్యక్రమం చేపడుతున్నట్లు రక్షణ మంత్రికి సీఎం వివరించారు. 1948 ఫిబ్రవరిలో మహాత్ముని చితభస్మాన్ని ఈసా.. మూసీ సంగమ స్థలిలో మిగతా 12లో..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా, ప్రతిపక్షాల్లో కూడా తనకు పోటీ ఇచ్చే నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

# రాబోయే పదిన్నరేళ్ల పాటు నేనే సిఎం

## 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు

"2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయి. జమిలి ఎన్నికల్లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్రమంత్రికి ఇచ్చాము. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నాం"
-రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

- అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది
- ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తా
- నా ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ అనేది లేదు
- కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్‌ట్యాపింగ్ కేసు సీబీఐకి
- నిబంధనల ప్రకారమే సింగరేణి టెండర్లు
- దిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): 2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అప్పుడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని ఆయన వెల్లడించారు. నూటికి నూరు శాతం తన ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ లేదని స్పష్టం చేశారు. దిల్లీలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు మిగతా 12లో..

## బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు

కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

299 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): ఏడాదికి పైగా తీవ్ర రాజకీయ అనిశ్చితిలో ఉన్న మిగతా 2లో..



## నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

- ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయి
- ఆ ట్రేడ్ డీల్ వల్ల దేశ రైతులు నష్టపోతారు
- రైతుల రక్తాన్ని ట్రంప్‌నకు మోదీ అమ్మేశారు
- నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేసిన రాహుల్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. తనపై కేసులు పెట్టినా, ప్రివిలేజ్ మోషన్ దాఖలు చేసినా తాను పట్టించుకోనని అన్నారు. తాను దేశ రైతుల కోసం పోరాడుతానని తెలిపారు. అలాగే భారత్-అమెరికా ట్రేడ్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని, రైతులను అమ్మేశారని ఆరోపించారు. ఈ క్రమంలో మోదీని రైతు వ్యతిరేకిగా అభివర్ణించారు. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతుల్లో నరేంద్ర మోదీ పగ్గాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో మిగతా 12లో..

## మూడవ తరగతి నుంచే అందుబాటులోకి 'ఏఐ'

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): కృత్రిమ మేధస్సు (ఏఐ) విధానాన్ని భారతదేశంలోని విద్యార్థులందరికీ చేరువ చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విద్య సహా అన్ని రంగాల్లో ఏఐ మిగతా 2లో..

## పంచాయితీలకు మరో రూ.387 కోట్లు విడుదల

ఫలించిన మంత్రి సీతక్క వినతి

హైదరాబాద్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం కింద రూ.387 కోట్లని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి విడతగా ఇప్పటికే రూ. 259.36 కోట్లు విడుదలైన విషయం తెలిసిందే. తాజా విడతతో కలిపి మొత్తం నిధులు రూ. 646.36 కోట్లు విడుదలయ్యాయి. తెలంగాణకు 15వ ఆర్థిక సంఘం కింద మిగతా 12లో..

# ఎవరికి ఎన్ని స్థానాలు?

- ఫలితాలపై అభ్యర్థుల్లో ఉత్కంఠ
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రధాన పార్టీలు
- ఎక్కడా తగ్గకుండా పెద్ద ఎత్తున ప్రచారాలు
- నేడే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేసిన ఈసీ
- ఉదయం 8 గంటల నుంచి జరగనున్న లెక్కింపు





హైదరాబాద్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన ఓటర్ల తీర్పు నేడు వెల్లడి కానుంది. ఉదయం 8 గంటల 123 కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాల్టీల్లో 28 లక్షల 4వేల 274 ఓట్లు 7 కార్పొరేషన్లలో లక్ష 5 వేల 132 ఓట్లు లెక్కించాల్సి ఉంది. స్ట్రాంగ్ రూముల్లో 16 వేల 31 బ్యాలెట్ బాక్సుల్లో ఓట్లను భద్రపరిచారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాల వెల్లడికి సంబంధించిన మార్గదర్శకాలపై అధికారులకి రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆ తర్వాత బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లు లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రం వారీగా 25 బ్యాలెట్ పత్రాలని ఒక బండిల్‌గా చేసి లెక్కింపు చేపట్టనున్నారు. ఒక్కో రౌండ్‌కు 40 కట్టలు అంటే వెయ్యి ఓట్లను కౌంటింగ్ టేబుల్‌కు పంపిస్తారు. ఓట్లను ఏజెంట్లకు చూపించి అభ్యర్థుల వారీగా ట్రేలో వేస్తారు. అభ్యర్థులకు వచ్చిన ఓట్లను 100 చొప్పున బండిల్ చేస్తారు. రౌండ్లు, టేబుళ్ల వారీగా అభ్యర్థులు నోటా, మిగతా 2లో..

## కార్మిక చట్టాలకు నిరసనగా బంద్

- తెలంగాణలో పలుచోట్ల ఆందోళన
- సింగరేణిలో కార్మిక సమ్మె ప్రభావం
- సమ్మెతో పూర్తిగా నిలిచిన పనులు



హైదరాబాద్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మె ప్రశాంతంగా కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో సమ్మెతో ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో సేవలు నిలిచిపోయాయి. సార్వత్రిక సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ఎక్కడికక్కడే బస్సులు, కార్లు, ఆటోలను అడ్డుకున్నారు. రోడ్డుపైనే వాహనాలను నిలువరించి మిగతా 12లో..

## ఎన్ని కార్పొరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

శేరిలింగంపల్లి నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి మిగతా 12లో..



# సంపాదకీయం

## దివాళా పథకాలకు అడ్డుకట్ట వేసేదెవరు?

ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా..అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచితపథకాల గురింగి డిమాండ్ చేస్తున్నారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఏమేమి చేశామో అని కాంగ్రెస్ వివరించింది. విపక్ష బిఆర్ఎస్ మాత్రం ఇవ్వని జాబితా చదివింది. తులం బంగారం ఇచ్చారా..రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీశారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇకపోతే ఇప్పటి లక్షా 25కోట్ల అప్పుల చేశారని అంటున్నారు. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో ఫలానా పథకం ఆగిందని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉ చితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పులకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్దతి ఏ ప్రభుత్వానికీ మంచింది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్దిని చేకూర్చడం ఎంతవరకు సబబో నేతలు ఆలోచన చేయడం లేదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిం దని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతు లెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారతదేశం అంధకార యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకా నొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేసారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్‌ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గతంలో హెచ్చరించారు. ఆనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడా వ్యతిరేకించాయి. మోడీకి సంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీ ఎంతో విచిత్రంగా ఆ తర్వాత ఏడాది మధ్యప్రదేశ్‌లో లక్ష్మీమోహనాపథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తామని, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథ కాన్నే ప్రకటించారు. బీహార్‌లో కూడా ఇలాంటి పథకంతోనే గట్టెక్కారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతేచేసింది. దీన్నిబట్టి ఉచితాలను వ్యతిరేకించినవారే సమయాను కూలంగా వాటిని మళ్లీ తెరపైకి తెస్తున్నారు. నగదుబదిలీల వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పడుతుందనే వాదన ఒకటి ఉన్నది. అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అందరికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోయాయి. అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. ఎన్నికల సంఘం కూడా ఈ పథకాల ప్రకటనలను నిషేధించాలి. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షించుకునేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కిలో రూపాయి బియ్యం ఇందుకు ఉదాహరణ.

# ఎవరికి ఎన్ని స్థానాలు?

మొదటిపేజీ తరువాయి..

చెల్లని ఓట్ల వివరాలు నమోదు చేసి చివరకి ఫలితాలు ప్రకటించనున్నారు.ఓట్ల లెక్కింపు కోసం సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లని రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇచ్చింది. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్లు, అభ్యర్థులు, వారి ఏజెంట్లకు మాత్రమే ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని ఎస్ఈసీ స్పష్టంచేసింది. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి లేదని తెలిపింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎస్ఈసీ, డీజీపీ, కలెక్టర్ల కార్యాలయాల్లో ఉన్నతాధికారులు పరిశీలించనున్నారు. బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణాలు, నగరాలన్నీ కలిపి 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో 75.88, కార్పొరేషన్లలో 66.05 శాతం మంది ఓట్లు వేశారు. మున్సిపాలిటీల్లో అత్యధికంగా చౌటుప్పల్‌లో 91.91 శాతం, అతి తక్కువగా నందికొండలో 59.68 శాతం పోలింగ్ నమోదైంది. చౌటుప్పల్‌తో పాటు చండూరు, జిన్నారం, పోచంపల్లి మున్సిపాలిటీల్లో 90 శాతానికిపైగా ఓటర్లు ఓటు వేశారు. 46 మున్సిపాలిటీల్లో 80 శాతం, 51 మున్సిపాలిటీల్లో 70 శాతం, 15 మున్సిపాలిటీల్లో 60 శాతం దాటింది. రెండు కార్పొరేషన్లలో పోలింగ్ 70 శాతానికి పైగా, నాలుగింటిలో 60 శాతానికి పైగా నమోదైంది. కార్పొరేషన్లలో నల్గొండలో 77.36 శాతం, కొత్తగూడంలో 74.52, రామగుండంలో 69.32, మహబూబ్‌నగర్‌లో 67.73, మంచిర్యాలలో 64.90, కరీంనగర్‌లో 62.98, నిజామాబాద్‌లో 59.12 శాతం పోలింగ్ జరిగింది. పట్టణాలు, నగరాల్లో పురుషుల కంటే మహిళలు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నింటిలో కలిపి పురుషులు 72.63 శాతం ఓట్లేయగా, మహిళలు 73.39 శాతం మంది ఓటు వేశారు.రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీల్లోని 2 వేల 582 వార్డుల్లో 13 లక్షల 61 వేల 285 మంది పురుషులు, 14 లక్షల 42 వేల 751 మంది మహిళలు, 238 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. ఏడు కార్పొరేషన్లలో 4 లక్షల 90 వేల 544 మంది పురుషులు, 5 లక్షల 14 వేల 475 మంది మహిళలు, 113 మంది ట్రాన్స్‌జెండర్లు ఓట్లు వేశారు. పోలింగ్ సరళిని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీ రాణికుముదిని, సీడీఎంఏ కార్యాలయంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి టీకే శ్రీదేవి నిరంతరం పర్యవేక్షించి, క్షేత్రస్థాయిలో అవసరమైన విషయాలను ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పూర్తయిందని ఊపిరి పీల్చుకున్న రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు తమకు ఎన్ని ఓట్లు పడ్డాయోనని అంచనా వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ పురపాలక ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. ఎక్కడా తగ్గకుండా పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహించాయి. ఇప్పుడు వెలవడనున్న ఫలితాలపై అన్ని పార్టీల అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. తమ అభ్యర్థుల గెలుపు, ఓటములు ఎలా ఉండబోతున్నయి? అసలు ఓట్లు ఎన్ని పడ్డాయి. మెజార్టీ ఎంత వస్తుంది? అనే ప్రశ్నలలో మునిగి తేలుతున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా పడిన ఓట్లు, ఏజెంట్ల వద్ద ఉన్న వివరాలతో కాలనీల వారీగా ఎవరెవరు ఓట్లు తమకు వేశారోనని పలు విశ్లేషణలు చేసుకుంటున్నారు. పోలింగ్ సరళిని పార్టీల నాయకత్వాలకు వివరిస్తున్నారు. ఇప్పటికే కొందరు ఎగ్జిట్ పోల్స్ అంటూ కొన్ని మున్సిపాలిటీల్లో ఎవరికి ఎన్ని స్థానాలు వస్తాయి? ఎవరు మున్సిపల్ ఛైర్మన్‌లను గెలుచుకోనున్నారో? అనే విషయాలను అంచనా వేసి చెబుతున్నారు. అనుకూలంగా ఉండే సర్వేలకు తెగ ఆనందపడిపోతున్నారు. ప్రతికూలంగా ఉంటే మీ సర్వే తప్పు అని ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు? అసలు ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ ఎన్నిక ఈ నెల 16వ తేదీన ఉంటుందా? ఉండదా? అనే విషయాలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి.మక్తల్ 6వ వార్డు తప్ప బుధవారం మిగతా 15 చోట్ల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. స్టేట్ ఎలక్షన్ కమిషనర్ నిబంధనల ప్రకారం బుధవారం 15 వార్డులకు నిర్వహించిన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాధారణంగానే ఈ నెల 13న కొనసాగనుంది. లెక్కింపు అనంతరం ప్రధాన రాజకీయ పార్టీల బలబలాలు బయటపడనున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకొని, ఫలితాల రోజు అంటే ఫిబ్రవరి 13న మూడు అంచెలతో పోలీసుల భద్రత మరింత కట్టుదిట్టంగా, పటిష్ఠంగా ఏర్పాటు చేస్తున్నారని సమాచారం.6వ వార్డు ఎన్నిక, ఫలితం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలో కీలకం అయితే చందాపూర్, తిరుమలాపూర్ గ్రామ ఓటర్లతో పాటు బరిలో నిలిచే అభ్యర్థుల



కొట్టి పారేస్తున్నారు.
మరోవైపు మక్తల్ మున్సిపాలిటీలో మొత్తం వార్డుల సంఖ్య 16. సంబంధిత కౌన్సిలర్ స్థానాలకు ప్రధాన పార్టీల అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఈ క్రమంలో పోలింగ్‌కు ఒక రోజు ముందు అంటే ఫిబ్రవరి 10వ తేదీన 6వ వార్డు నుంచి పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడంతో దుమారం చెలరేగింది. ఆ వెంటనే బీజేపీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కాంగ్రెస్ నాయకుల బెదిరింపుల వల్లే మహదేవప్ప చనిపోయారని ఆరోపణలు చేశారు. కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ, బీజేపీ చీఫ్ రామచందర్‌రావు దీనిని కాంగ్రెస్ చేసిన హత్యనే అని ఆరోపించారు. ఆ వెంటనే పరిస్థితిని గమనించిన ఎన్నికల అధికారులు వార్డులో ఎన్నికను వాయిదా వేశారు. దీంతో మక్తల్‌లో మున్సిపల్ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో 6వ వార్డు ఖర్చు అమాంతం రెట్టింపు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మరోవైపు ఎక్స్ అఫీషియో ఓటర్ల (ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు) నమోదు, ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ఎంపిక ఇంతకు ముందు ప్రకటించిన తేదీల ప్రకారం జరుగుతాయా? లేదా అని అన్ని పార్టీల రాజకీయ నాయకుల్లో సందేహం నెలకొంది. మక్తల్‌లో మరణించిన ఘటనపై మంత్రి వాకిటి శ్రీహరి మరోసారి స్పందించారు. 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మృతితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మహదేవప్పకు తానెప్పుడూ ఫోన్ చేయలేదని, ఏమైనా సందేహం ఉంటే కాల్ డేటా కూడా పరిశీలించాలని కోరారు. తనపై వస్తున్న ఆరోపణలు రుజువైతే దేనికైనా సిద్ధమని ఆయన తేల్చి చెప్పారు. పోస్ట్‌మార్టమ్ రిపోర్ట్ తర్వాత అసలు కారణాలు తెలుస్తాయన్న మంత్రి, ఎన్నికల భయంతో మహదేవప్ప చనిపోయారని కుటుంబసభ్యుల అభిప్రాయంగా తెలిసిందని, అది కూడా పూర్తిగా నివృత్తి కావాలని చెప్పారు.

## పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తం

హైదరాబాద్,ఫిబ్రవరి12(ప్రజాజ్యోతి): భారీ పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు, కార్మికుల భద్రతకు ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు ఉన్నతాధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు, చర్యలపై స్పష్టమైన ఒక మాన్యువల్ ను సిద్ధం చేయాలని సి.ఎస్ ఆదేశించారు. గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సిగాచి ఇండస్ట్రీస్‌లో జరిగిన దుర్ఘటన పై ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను సంబంధిత అధికారులతో సి.ఎస్ సమీక్షించారు. ఈ ప్రమాదంలో మరణించిన కార్మికుల, బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లింపులు, కోర్టు కేసుల పురోగతిపై సంబంధిత విభాగాల ఉన్నతాధి కారులతో సి.ఎస్ సమీక్ష చేశారు. ఈసందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భారీ, మధ్యతర, చిన్నతరహా పరిశ్రమలలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలలో వివిధ విభాగాలు సమన్వయంతో తనిఖీలు నిర్వహించుకోవడానికి జాయింట్ ఇన్స్పెక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణకు రెగ్యులర్ మానిటరింగ్ ఉండే విధంగా అధికారులతో తనిఖీ నిర్వహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ, పోలీస్, పరిశ్రమలు, కార్మిక, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులతో కూడిన తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి ఆ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరిస్తే అన్ని విభాగాల అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని సి.ఎస్ అన్నారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు, భద్రతా ఆడిట్, అలాగే కార్మికుల భద్రతకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని సి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సంజయ్ కుమార్, దాన కిషోర్, ÷ర్ సర్వీస్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈఅఆం) కమిషనర్ శశాంక, కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ రవి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## మూడవ తరగతి నుంచే అందుబాటులోకి 'ఏఐ'

మొదటిపేజీ తరువాయి..

విస్తరిస్తోందని అన్నారు. దేశంలో 30 కోట్ల మంది విద్యార్థులు ఉన్నారని, 3వ తరగతి విద్యార్థుల నుంచి ఆధునాతన పరిశోధనలు నిర్వహించే విద్యార్థుల వరకు కృత్రిమ మేధను అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఢిల్లీలో జరిగిన ఏఐ-కాంక్లేవ్-2026 సదస్సులో పాల్గొన్న ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, కృత్రిమ మేధ రంగంలో భారత్ అభివృద్ధి చెందుతోందని అన్నారు. మన వద్ద మేధో సామర్థ్యానికి లోటు లేదన్నారు. కృత్రిమ మేధకు సంబంధించి పలు పరిశోధనలు జరుగుతున్నట్లు తెలిపారు. ఏఐకి సంబంధించిన పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను సృష్టించడంలో సాంకేతిక సంస్థలు నిమగ్నమయ్యాయని అన్నారు.




## బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..



బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఏడాదిన్నర క్రితం షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆ దేశం రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయింది. అప్పటి నుంచి ఆ దేశ పాలనను మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. మహమ్మద్ యూనస్ ఢాకాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల తర్వాత బంగ్లాదేశ్ లో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. మొత్తం 299 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 1,981 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. సుమారు 12.7 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ ను ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించిన సంగతి తెలిసిందే. దీంతో, ఆ పార్టీ లేకుండానే తొలిసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, జమాతే ఇస్లామీ కూటమి మధ్య ఉంది. షేక్ హసీనా ప్రస్తుతం ఇండియాలో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. హసీనా ప్రభుత్వం పతనమైన తర్వాత ఆ దేశంలో హిందువులపై దాడులు జరుగుతున్నాయి. ఇప్పటివరకు పలువురు హిందువులను దారుణంగా హత్య చేశారు. ఈ ఎన్నికల్లో జమాతే ఇస్లామీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే హిందువులపై దాడులు మరింత పెరిగే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఎర్రకోట దాడి వెనుక జైషే హస్తం..

మొదటిపేజీ తరువాయి..

జైషే మహమ్మద్ (జేఈఎం) ఉగ్రవాద సంస్థపై ఐక్యరాజ్యసమితి (యూఎన్) సంచలన నివేదికను విడుదల చేసింది. గతేడాది ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఉగ్రదాడి వెనుక జైషే హస్తం ఉందని, ఆ సంస్థ మహిళలతో ప్రత్యేకంగా ఒక ఉగ్రవాద విభాగాన్ని కూడా ఏర్పాటు చేసిందని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఐరాస భద్రతా మండలికి చెందిన ఆల్-ఖైదా, ఐసిస్ ఆంక్షల పర్యవేక్షణ బృందం ఈ నివేదికను రూపొందించింది. 2025 నవంబర్ 9న ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన దాడిలో 15 మంది మరణించారని, ఈ ఘటనతో జైషే మహమ్మద్‌కు సంబంధం ఉన్నట్లు తమకు సమాచారం అందిందని పేర్కొంది. ఈ దాడితో పాటు మరికొన్ని దాడులకు జైషే బాధ్యత వహించినట్లు ఒక సభ్య దేశం తెలిపినట్లు నివేదికలో పొందుపరిచారు. అంతేకాకుండా జైషే చీఫ్, అంతర్జాతీయ ఉగ్రవాది మసూద్ అజార్ 2025 అక్టోబర్ 8న 'జమాత్ ఉల్-ముమినత్' పేరుతో మహిళా విభాగాన్ని అధికారికంగా ప్రకటించినట్లు నివేదిక తెలిపింది. ఉగ్రవాద దాడులకు మద్దతు ఇవ్వడమే లక్ష్యంగా ఈ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. అయితే, ఈ నివేదికలో మరో ఆసక్తికరమైన అంశం వెలుగులోకి వచ్చింది. ఒక సభ్య దేశం (పాకిస్థాన్ అని భావిస్తున్నారు) మాత్రం జైషే సంస్థ ఎప్పుడో 'నిర్వీర్యం' అయిపోయిందని వాదించింది. నివేదికలో జైషే ప్రస్తావనపై పాకిస్థాన్ తీవ్ర నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం. పాకిస్థాన్ వాదన ఎలా ఉన్నప్పటికీ, జైషే మహమ్మద్ ఇప్పటికీ చురుకుగా కార్యకలాపాలు సాగిస్తోందని, అంతర్జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమించిందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

## అమెరికా ట్రేడ్ డీల్ ఫ్యాక్ట్‌షీట్‌లో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్ అమలుకు ఇరుదేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపింది. ఈ ట్రేడ్ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై ఫ్యాక్ట్‌షీట్‌లో అమెరికా ఇటీవల చేసిన సవరణలు రెండు దేశాల మధ్య భాగస్వామ్య అవగాహనలను ప్రతిబింబిస్తాయని స్పష్టం చేసింది. ఈ మేరకు విలేకరుల సమావేశంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. ట్రేడ్ డీల్‌పై ఫ్యాక్ట్‌షీట్‌లో వైట్ హౌస్ చేసిన మార్పుల గురించి రణ్‌ధీర్ జైస్వాల్‌ను విలేకరులు ప్రశ్నించారు. "ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై విడుదల చేసిన ఉమ్మడి ప్రకటన ఇరుపక్షాల మధ్య పరస్పర అవగాహనకు నిదర్శనం. ఇరుదేశాలు పరస్పర ప్రయోజనాల కోసం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌పై ఇరుదేశాలు ఫిబ్రవరి 7న ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. భారత్, అమెరికా ఇప్పుడు ట్రేడ్ డీల్‌కు సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేయడానికి, మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేయడానికి కలిసి పనిచేస్తున్నాయి. యూఎస్ ఫ్యాక్ట్ షీట్‌లోని సవరణలు ఇరుదేశాల ఉమ్మడి ప్రకటనలో ఉన్న పరస్పర అవగాహనలను ప్రతిబింబిస్తాయి." అని రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఇటీవలే ఇండియా-యూఎస్ మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. ఈ నేపథ్యంలో కీలక అంశాలతో కూడిన ఫ్యాక్ట్ షీట్‌ను శ్వేతసౌధం సోమవారం రిలీజ్ చేసింది. ఆ తర్వాత కొన్ని గంటల్లోనే దానిలో ఇబ్బందికర అంశాల్లో మార్పులు చేపట్టింది. భారత ప్రభుత్వం కొన్ని పప్పు ధాన్యాలపై సుంకాలను తగ్గిస్తుందంటూ తొలుత పేర్కొన్న యూఎస్ ఆ తర్వాత ఆ లైన్‌ను తొలగించింది. నట్స్, సోయాబీన్ ఆయిల్, వైన్ వంటి జాబితా నుంచి పప్పు ధాన్యాలను తీసేసింది. అలాగే 500 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తుల కొనుగోళ్లకు 'భారత్ కట్టుబడి ఉంది' అన్న పదాన్ని 'కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ఉంది' అన్నట్లు మార్చేసింది.

**CHANGE OF NAME**

I, **KATTURI PREETHIKA D/O KATTURI RAKESH (old name)** born on 05-01-2002 at nizamabad earlier was Holding Passport No. S0666033 DT: 02-04-2018 hereby changing my name and henceforth in future I would be known as **KATHURI PREETHIKA D/O KATTURI RAKESH (new name)**, H. No.9-83/2 Gandhi chowk Boath Dist. Adilabad-504304 Telangana State.

**DECLARANT.**
**KATHURI PREETHIKA**
**D/O KATTURI RAKESH**

**Place: Boath**
**Date: 12-02-2026**

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే

## తిర్యాణి ధర్నాలో కార్మిక నేతల డిమాండ్



**తిర్యాణి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా గురువారం తిర్యాణి మండల కేంద్రం కార్మిక నిరసనలతో హోరెత్తింది. సీపీఎం, సీఐటీయూ, అంగన్‌వాడీ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళన కార్యక్రమం భారీ ఎత్తున సాగింది. చింతపల్లి నుంచి కొమురం భీం చౌరస్తా వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం కొమరం భీం చౌరస్తా బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నేత టీకానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త కార్మిక సంస్కరణలు, నాలుగు లేబర్ కోడ్‌లు కేవలం యజమానులకు లాభం చేకూర్చేలా ఉన్నాయని, ఇవి కార్మికుల ఉద్యోగ భద్రతను ప్రశ్నార్థకం చేస్తున్నాయని మండిపడ్డారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ రంగ సంస్కరణలను నిలిపివేయడంతో పాటు, ఉపాధి హామీ పథకంలో ఎలాంటి మార్పులు చేయకూడదని, నూతన విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని నేతలు స్పష్టం చేశారు.?ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై తమ పూర్తి మద్దతును ప్రకటించారు. కార్మికుల హక్కుల కోసం చేసే ఏ పోరాటానికైనా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుద్దే విజయ్, పెరుమండ్ల వెంకటేశం గౌడ్, తలండి సర్పంచ్ నైతం మంగు, గ్రామ పంచాయతీ వర్కర్స్ జిల్లా అధ్యక్షుడు సుద్దాల తిరుపతి, ఆడ శ్యామ్ రావు, గాజుల శ్రీనివాస్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగు లచ్చ గౌడ్, గుండం శంకర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# రోబోటిక్స్ పోటీలలో రాష్ట్ర ప్రథమ స్థానాన్ని సాధించిన స్లేట్ విద్యార్థులు



**జన్నారం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** ఈ బాట్ ప్లస్ ఇన్నోవిటి రోబోటిక్స్ ఛాంపియన్ షిప్ 2025-26 పోటీలలో మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించారని స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ పోటీకి సంబంధించిన ఆన్లైన్ పరీక్ష జనవరి 10 వ తేదీన నిర్వహించగా స్లేట్ ఎక్సలెన్స్ స్కూల్ 7వ తరగతి కి చెందిన విద్యార్థులు శౌర్య,శ్రేయస్,వైభవ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించి 5000 రూపాయలు నగదు బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా స్లేట్ విద్యాసంస్థల ఛైర్మెన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు సాంకేతిక రంగాలలో, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీలలో తీర్చిదిద్దడమే స్లేట్ విద్యాసంస్థల లక్ష్యమని భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి కన్న తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు,విద్య నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను తీర్చిదిద్దిన ఈ బాట్ ఇంచార్జి ఉపధ్యాయురాలు శ్రావణి తో పాటు విద్యార్థులను ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ శిరీన్ ఖాన్, ఉపాధ్యాయులు జాకీర్, అస్మా, తల్లిదండ్రులు అభినందించారు.

# కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించాలి

- టీఏపీఆర్పీ అసోసియేషన్
- దేశవ్యాప్త సమ్మెకు పెన్షనర్ల సంఘం మద్దతుగా నిరసన



**మంచిర్యాల, 12, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్పీఏ) రాష్ట్ర కార్యవర్గ నిర్ణయం మేరకు కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన గురువారం నాటి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మంచిర్యాల జిల్లా అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా సంఘం నాయకులు సమ్మెలో పాల్గొని కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంచిర్యాల జిల్లా శాఖ అధ్యక్షులు కే. ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులకు రక్షణగా నిలిచిన కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా లేబర్ కోడ్స్ తీసుకురావడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. అలాగే ప్రజలందరిపై భారం మోపే విద్యుత్ సవరణ బిల్లు--2025 ను ఉపసంహరించుకోవాలని, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు (ఎఫ్ డి ఐ) అనుమతి ఇవ్వాలనే ప్రతిపాదనను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి నష్టం కలిగించే చట్టాలు, రైతు విత్తన సవరణ బిల్లును రద్దు చేయాలని, పెన్షనర్లకు తీవ్ర నష్టం కలిగించే వాలిడేషన్ చట్టం--2025 ను కూడా వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమ్మెలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ జి. చక్రధర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి రాజారెడ్డి, బి. కుమారస్వామి, కే.ఎం.ఎస్. రెడ్డి, ఎం. పాండురంగ, జిల్లా కోశాధికారి ఆడెపు శంకరయ్య, కార్యదర్శులు హక్కు లచ్చన్న, కే.జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో వాటాల ఉపసంహరణ రద్దుచేయాలి

- దేశవ్యాప్త సమ్మెలో మంచిర్యాల బీమా ఉద్యోగులు




**మంచిర్యాల, 12, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** ఎల్ఐసి సంస్థలో వాటాల ఉపసంహరణ వల్ల దేశ ప్రజల ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటాయని, ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని మంచిర్యాల ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసిఇయు) నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మంచిర్యాల బీమా ఉద్యోగులు విధులను బహిష్కరించి స్థానిక ఎల్ఐసి కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. లాభాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం పూర్తిగా ప్రజావ్యతిరేక చర్యగా అభివర్ణించారు. కొత్త లేబర్ కోడ్స్ ద్వారా కార్మిక హక్కులను హరించి, కార్పొరేట్లకు అనుకూల విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని నాయకులు ఆరోపించారు. స్వదేశీ మంత్రం జపించిన పాలకులు నేడు విదేశీ కంపెనీలకు గులాంగిరి చేయడాన్ని ప్రజలు ఎప్పటికీ హర్షించరని వారు విమర్శించారు. ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని, ఇందుకోసం ప్రజలే స్వయంగా నడుం బిగించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో ప్రవచించిన సంక్షేమ రాజ్య భావనకు నేటి పాలకులు తిలోదకాలిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సాగుతున్న ఈ పోరాటం దేశభక్తియుత పోరాటమని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయూ కరీంనగర్ డివిజన్ సంయుక్త కార్యదర్శి రంగు రాజేశం, మంచిర్యాల శాఖ అధ్యక్షుడు ఎ. తిరుపతి రెడ్డి, కార్యదర్శి ఎం. రామదాసు, సీనియర్ నాయకులు రమేష్ బాబు, శైలజ, శ్రీనివాస్, చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయ పనితీరుపై తీవ్ర అసంతృప్తి

- వాంకిడిలో పరిపాలనా వ్యవస్థపై ప్రశ్నార్థకం
- మండలంలో ఎంపిడిఓ కార్యాలయంపై చర్చనీయాంశం
- స్పందన లేక ఇబ్బందుల్లో ప్రజలు
- కలెక్టర్ జోక్యం కోరుతూ విజ్ఞప్తి
- పారదర్శకత లోపమా? వాంకిడిలో పరిపాలనపై అనుమానాలు
- సమర్థ పరిపాలన కోసం మండల ప్రజల వేడుకలు



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో పరిపాలనా వ్యవస్థపై ఇటీవల తీవ్ర చర్చ మొదలైంది. ముఖ్యంగా మండల అభివృద్ధి అధికారి ఎంపిడిఓ కార్యాలయ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.వాంకిడి ఎంపిడిఓ కార్యాలయానికి వాట్సాప్ మరియు ఇతర కమ్యూనికేషన్ మార్గాల ద్వారా సమాధానాలు, ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లభించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సమాచారం కోసం ప్రయత్నించినా సమాధానం రాకపోవడంతో బాధితులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు కార్యాలయాన్ని ఆశ్రయించినప్పటికీ సరైన స్పందన లేకపోవడం, సమయానికి సమాధానాలు ఇవ్వకపోవడం వంటి అంశాలపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వయంగా వాంకిడి ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఫిర్యాదులపై స్పందన లేకపోవడంపై విమర్శలు మండలంలోని భూ సమస్యలు, గృహ నిర్మాణ పథకాలు, గ్రామాభివృద్ధి పనులు, పంచాయతీ సంబంధిత అంశాలు వంటి అనేక సమస్యలపై ప్రజలు కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారని సమాచారం. అయితే వినతిపత్రాలు అందజేసిన తర్వాత కూడా వాటిపై చర్యల పురోగతి తెలియజేయడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు ఇచ్చిన తర్వాత వారాలు గడిచినా స్పందన రాకపోవడంతో ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. కొంతమంది బాధితుల ప్రకారం.. అధికారులను ప్రత్యక్షంగా కలవడానికి ప్రయత్నించినప్పుడు కూడా అందుబాటులో లేకపోవడం లేదా సరైన సమయం ఇవ్వకపోవడం జరుగుతోందని అంటున్నారు. దీనివల్ల ఒక చిన్న సమస్య పరిష్కారం కోసం కూడా పలుమార్లు కార్యాలయాన్ని చుట్టాల్సి వస్తోందని వారు వాపోతున్నారు.కార్యాలయానికి వచ్చిన ప్రజలకు కనీస మర్యాద కూడా చూపడం లేదని కొన్ని వర్గాల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమస్య వివరించడానికి ప్రయత్నిస్తే పూర్తి వివరాలు వినకుండా పంపించివేయడం,నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం వంటి అంశాలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి. ప్రజాసేవ చేయాల్సిన కార్యాలయం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే పరిపాలనపై నమ్మకం దెబ్బతింటుందని సామాజిక వర్గాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

**పారదర్శకత లోపం :** ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత ఉండాలని ప్రజలు కోరుతున్నారు. లబ్ధిదారుల ఎంపిక, అభివృద్ధి పనుల ప్రగతి, నిధుల వినియోగం వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం వల్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెబుతున్నారు. అధికారుల నుంచి సరైన సమాచారం లభించకపోవడం వల్ల ప్రజలు మధ్యవర్తులపై ఆధారపడాల్సి వస్తోందని కొందరు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ జోక్యం కోరుతూ ఈ పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ వాంకిడి మండల ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యాలయ పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించి, అవసరమైతే తగిన మార్పులు చేయాలని వారు కోరుతున్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ప్రజల ఆకాంక్ష సమర్థ పరిపాలన మండల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో చేరాలంటే స్థానిక పరిపాలన సమర్థంగా ఉండాలి. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం, ఫిర్యాదులపై సమయానుకూల సమాచారం ఇవ్వడం, మర్యాదపూర్వకంగా వ్యవహరించడం వంటి అంశాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని సామాజిక వర్గాలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం మండలంలో ఎంపిడిఓ కార్యాలయంపై వచ్చిన ఆరోపణలు నిజానిజాలు తేల్చాల్సిన అవసరం ఉందని, జిల్లా స్థాయి అధికారులు దీనిపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. సరైన చర్యలు తీసుకుంటేనే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం మరింత బలపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# లింగ నిర్ధారణ నేరమే...

- ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలకు డీఎంహెచ్ఓ హెచ్చరిక
- ప్రైవేట్ ఆసుపత్రుల రేడియాలజిస్టులతో సమీక్షా సమావేశం






**మంచిర్యాల, 12, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాల రేడియాలజిస్టులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. అనిత అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. పుట్టబోయే శిశువు ఆడా,మగా అని అడగడం, నిర్ధారించి చెప్పడం రెండూ నేరాలేనని తెలిపారు. లింగ నిర్ధారణ కోసం సంప్రదించిన వారు, ప్రోత్సహించిన వారు, చేయించుకున్న వారందరికీ గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ లింగ ఎంపిక నిషేధ చట్టం (పిసిపిఎన్డిటి ఆక్ట్ ) ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని, అందువల్ల ప్రతి వైద్యుడు చట్టాన్ని కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో గర్భవతులు, రోగులకు తగిన వైద్య సౌకర్యాలు, కూర్చోవడానికి సదుపాయం, వీల్ చైర్లు, మంచినీటి వసతి తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలకు వచ్చే ప్రతి రోగి వివరాలను సంబంధిత పోర్టల్‌లో నమోదు చేయాలని, కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన కొత్త ఫారమ్‌లలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. స్కానింగ్‌కు వచ్చే రోగుల ఆధార్ వివరాలను సేకరించాలన్నారు. స్కానింగ్‌కు తీసుకుంటున్న చార్జీలు, ఫీజులు, వైద్యుల వివరాలు గోడపై స్పష్టంగా ప్రదర్శించాలని, వైద్యుడు అందుబాటులో ఉండే సమయాలను తెలియజేసే సమాచారం ఉంచాలన్నారు. లింగ నిర్ధారణ వ్యతిరేక అవగాహన పోస్టర్లు తప్పనిసరిగా అతికించాలని, ప్రతి స్కానింగ్ కేంద్రంలో చట్టానికి సంబంధించిన పుస్తకం, రిజిస్టర్లు అందుబాటులో ఉంచాలని, స్కానింగ్ కేంద్రాల్లో ఆడా--మగా నిర్ధారించే విధంగా ఎలాంటి పోస్టర్లు ఉంచరాదని స్పష్టం చేశారు. ప్రతి స్కానింగ్ చేసిన రోగి వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు. "ఆడదే ఆధారం -- మన కథ ఆడనే ఆరంభం", "ఆడపిల్లను పుట్టనిద్దాం -- బతకనిద్దాం -- చదవనిద్దాం", "బేటి బచావో బేటి పడావో" కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలన్నింటిలోనూ ఈ అంశాలపై పోస్టర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అరుణశ్రీ, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ కోటేశ్వరరావు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, సీనియర్ రేడియాలజిస్టులు డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ రాంబాబు, డాక్టర్ కీర్తి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రవి, డాక్టర్ రూపా రమణి సహా 12 మంది రేడియాలజిస్టులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో 3 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ప్రజలకు, కష్టపడ్డ కార్యకర్తలకు ధన్యవాదాలు
- బ్లాక్ మైలింగ్ రాజకీయాలు చేస్తే మి గోండు బిడ్డడు భయపడడు - నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి



**ఖానాపూర్ ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, నిర్మల్, భైంసా3 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచికాంగ్రెస్ జెండా ఎగరేస్తామని, అలాగే చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటుందని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కోసం పని చేసిన పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలను, జేఏసీ పేరిట దొరలు ఆడిన నాటకాలను ప్రజలు నమ్మలేదన్నారు. పదేళ్ల ఖానాపూర్ వెనుకబాటుకు ఆ దొరలే కారణమని అన్నారు. బ్లాక్ మైలింగ్ బెదిరింపుల రాజకీయాలు చేస్తే మి గోండు బిడ్డ ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం దొరల ఆటలు సాగవని అలాంటి వాళ్లకు భయపడేది లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల పబ్బం గడిపేందుకే చిల్లర రాజకీయాలకు వడగట్టి ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లు భ్రమలు ప్రజల్లో తీసుకెళ్లిన వాళ్లను నమ్మలేదని బొజ్జు పటేల్ వివరించారు జేఏసీ పేరా బ్లాక్మెయిలింగ్ రాజకీయాలు మానుకోవాలని లేనిపక్షంలో ప్రజలే ఎన్నికల్లో బుద్ధి చెప్పినట్లు రానున్న రోజుల్లో నిలదీస్తారని ఎన్ని జిమ్మిక్కులు నాటకాలు అడిన ప్రజా క్షేత్రంలో తప్పు ఒప్పుకోవాల్సిందేనని అన్నారు ఇంటిగ్రేటెడ్ స్కూల్ వల్ల కాంగ్రెస్ పార్టీకి గండి పడిందన్న పుకార్లు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు పోలింగ్ రోజే టిఆర్ఎస్ బిజెపి నాయకులు కలిసి చైర్మన్ సాధించుకుందామని గుసగుసలు పెట్టడం ప్రజలు గమనిస్తున్నారని దొరల గడిల పాలన పోయి ప్రజా పాలన తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన ఖానాపూర్ లో ఇంకా కొంతమంది దొరలు శాసిస్తూ రాజకీయాలు చేస్తున్న వాటిని పూర్తిస్థాయిలో కూకటి వేళ్ళతో భూస్థాపితం చేసేవరకు గోండు బిడ్డ బొజ్జు పటేల్ ఊరుకోడని స్పష్టం చేశారు మోడల్ స్కూల్ నిర్మించడానికి ఐదెకరాల స్థలం, పదేళ్లలో చూపించలేదని ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సాంక్షన్ చేయించలేదని విమర్శించారు బస్తీ దావకాన కోసం స్థలం లేక రెంకొనివాగు పక్కన శంకుస్థాపన చేశామన్నది గుర్తు చేశారు తమ ఇంటి దైవ సాక్షిగా తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం చేసిన దాన్ని కూడా పక్కన పెట్టి చిల్లర రాజకీయాలకు ఒడిగట్టి కరపత్రాలు సృష్టించడం దీనికి ఓ ఉద్యమనేత బ్లాక్ మైలర్గా మెలగడం ఖానాపూర్ ప్రాంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు కొన్ని రోజులు అటకెక్కిన జేఏసీ మళ్లీ ఎన్నికల్లోనే ఎందుకు తెరలేపిందని జేఏసీ నాయకులే ఆత్మవంచన చేసుకోవాలని అన్నారు చదువు రాణి చదువు లేని సంస్కారం లేని వ్యక్తులుగా కండువాలతో పోలింగ్ కేంద్రాలకు పట్నంలో అన్ని వార్డులకు తిరిగితే పోలీసు ఆపిన దాన్ని ప్రతిపక్ష బిజెపి బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అధికార పార్టీపై నిభంనెట్టడం ఎంతవరకు సమంజసం అని అసహానం వ్యక్తం చేశారు

**స్థాయి లేని వాళ్ళతో మేమేల తడి బట్టలతో గుళ్లోకోస్తాం ఇప్పటికీ కట్టుబడి ఉన్నాం :** ఇంటిగ్రేటర్ స్కూల్ పేరా రాజకీయం చేస్తున్న జేఏసీ నాయకులతో పాటు ఇతరులకు ఛాలెంజ్ చేసిన విధంగా గుళ్లోకి తడి బట్టలతో వచ్చి ప్రమాణం చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని స్థాయి లేని వాళ్ళు వస్తే మేం ఎలా వస్తామని జేఏసీ నాయకులు దమ్ముంటే నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు తీసుకొని వస్తే కట్టుబడి వారితోపాటు ప్రమాణం చేస్తామన్నారు రానున్న రోజుల్లో జేఏసీల, దొరల దొంగాటలను బయటపెడతామని లాక్కున్నా భూములను అవినీతి చేసిన విషయాలను బహిర్గతం చేసే వరకు ఊరుకో బొమని తమకి ఇప్పటికీ ప్రాంతీయ విభేదాలు లేవని అన్నారు ఇంకా మూడేళ్లలో ఖానాపూర్ ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొనికెని దయానంద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజు రా సత్యం మాది జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ యూసుఫ్ ఖాన్ కడార్ల గంగా నరసయ్య వెంకటప్పయ్య బక్కశెట్టి లక్ష్మణ్ మేదరి రాజేశ్వర్ షబ్బీర్ భాష రాజేందర్ గౌడ్ లక్ష్మి పతి గౌడ్ శ్రీపాద శేషాద్రి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు 12 వార్డుల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కార్యకర్తలు తదితరులు,ఉన్నారు.

# సింగరేణిలో మోగిన ఒక్క రోజు సమ్మె సైరన్.....

- దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికుల ఉధృత నిరసనలు
- సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

**మంచిర్యాల, 12, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా గురువారం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికులు విధులు బహిష్కరించి తీవ్ర నిరసన చేపట్టారు. ఈ ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) ఆధ్వర్యంలో గనులన్నింటి వద్ద నిరసన కార్యక్రమాలు, ధర్నాలు నిర్వహించాయి. అనంతరం శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా, రాస్తారోకో చేపట్టి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టీయూసీ (ఐఎన్టియుసి) జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్, సీఐటీయూ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, టీబీజీకేఎస్ (టిబిజికేఎస్) ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఐఎఫ్‌టీయూ (ఐఎఫ్టియు) రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ లు పాల్గొన్నారు . వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు దేశ శ్రామిక వర్గాన్ని తీవ్రంగా నష్టపరుస్తున్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లను వినిపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సుమారు 47 వేల కోట్ల అప్పును వెంటనే చెల్లించాలని, బొగ్గు తవ్వక పనుల్లో కేవలం పర్మనెంట్ కార్మికులనే నియమించాలన్నారు. అదేవిధంగా సింగరేణిలో నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయాలని, సింగరేణిలో వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని, సింగరేణి కార్మికులందరికీ సొంత ఇంటి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ సమ్మెలో సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోరాటాన్ని విజయవంతం చేశారని జేఏసీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముసుకి సమ్మయ్య, ఎస్.కే. బాజీ, సైదా, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, గర్గస్వామి జీవన్, జోయల్, సీఐటీయూ నాయకులు బాలాజీ, చంద్రశేఖర్, బండి రమేష్, పొగాకు రమేష్, ఐఎఫ్‌టీయూ నాయకుడు బ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే జిల్లా మున్సిపల్ ఓట్ల లెక్కింపుకుబారి భద్రతా ఏర్పాట్లు

- పార్కింగ్ బారికేడింగ్‌తో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలులి
- కౌంటింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టం అనుమతి ఉన్నవారికే ప్రవేశం
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల






**ఖానాపూర్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని నిర్మల్ ఖానాపూర్ భైంసా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం కౌంటింగ్ కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్, బారికేడింగ్, ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ప్రవేశంపై పాటించాల్సిన విధి విధానాలపై అధికారులకు ఎస్పీ జానకి షర్మిల దిశానిర్దేశం చేశారు. నేడు శుక్రవారం జరగనున్న కౌంటింగ్ కేంద్ర పరిసరాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేసి, అనుమతి పత్రాలు ఉన్న సిబ్బంది, ఇతర ప్రతినిధులను మాత్రమే లోపలికి అనుమతిస్తామని తెలిపారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు, గస్తీ బలగాల మోహరింపు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టి నట్లు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు, భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.

# సేవాలాల్ జయంతి పోస్టర్లు ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే

- బంజారా, లంబాడ సోదరులందరూ తరలిరావాలని పిలుపు



**నేరడిగొండ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** 18వ తేదీన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల పోస్టర్లను ఈరోజు నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామాల బంజారా, లాంబాడా సోదరులు ఉత్సవాలకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమాజం యొక్క కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాథోడ్ భీంరావ్ నాయక్, అధ్యక్షులు జాదవ్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి వినాయక్ రావ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు సమయస్ఫూర్తితో ఆలోచించి జీవితంలో రాణించాలి

### -జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్

నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి
నేటి పోటీ ప్రపంచంలో బాలికలు కేవలం పుస్తక జ్ఞానంతో మాత్రమే కాకుండా సృజనాత్మకత, సమయస్ఫూర్తి,వివేకంతో కూడిన ఆలోచనలను అలవర్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ పేర్కొన్నారు.గురువారం నాగర్ కర్నూల్ మండల పరిధిలోని నాగనూల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ,తరగతి విద్యార్థినుల
ఫేర్వె కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో



మాట్లాడుతూ,రాబోయే పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితానికి తొలి మెట్టు వంటివని పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి,మంచి మార్కులు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రతి బాలిక తనలోని ప్రతిభను గుర్తించి,సృజనాత్మకతను పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించి విద్యార్థి దశలోనే క్రమశిక్షణను,పట్టుదలను,సానుకూల దృక్పథం అలవర్చుకుంటే లక్ష్యం సులభమవుతుందని
కష్టకాలంలో నిరుత్సాహపడకుండా వాటిని అవకాశాలుగా మలుచుకుని ముందడుగు వేయగలిగినవారే జీవితంలో రాణిస్తారన్నారు.
మహిళా విద్య సమాజాభివృద్ధికి కీలకమని చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి,టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,కే.జీ.బీ.వీ ప్రత్యేకాధికారి,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS

నారాయణపేట నియోజకవర్గం
ప్రతినిధి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)
స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రంల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు.
కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 BNSS (144Crpc)అమల్లో ఉంది.
ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు.
నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గురువారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల మరియు పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల కౌన్సిలర్ల ఓట్ల లెక్కింపు సందర్భంగా నాలుగు కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట




పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం నిర్వహించనున్న ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకుని స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద, సిసి కెమెరాలు, ఆర్మ్డ్ పోలీస్, సివిల్ పోలీసులతో మూడంచల భద్రత ఏర్పాటు చేసి, ప్రవేశ–నిష్క్రమణ మార్గాల వద్ద సీసీ కెమెరాలు ద్వారా నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనుమతి లేని వ్యక్తులు స్ట్రాంగ్ రూమ్ మరియు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లు మరియు ఇతరులు పోలీసులు సూచించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్‌లోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.
విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని తెలిపారు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని పేర్కొన్నారు. అలాగే కౌంటింగ్ కేంద్రాల వద్ద 163 BNSS (144) సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలేవరు గుంపులు గుంపులుగా ఉండరాదని గెలిచిన వారికి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు అని మోడల్





కండక్ట్ కోడ్ అయిపోయిన తర్వాత పోలీసుల పర్మిషన్ తీసుకొని విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు.
కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ టేబుళ్లు, అభ్యర్థుల ఏజెంట్లకు కేటాయించిన స్థానాలు, మీడియా పాయింట్ మరియు మౌలిక సదుపాయాలపై అధికారులతో చర్చించారు. లెక్కింపు ప్రక్రియ ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 550 మంది పోలీసులతో నాల్గు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ప్రజలు, అభ్యర్థులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు

-ఎన్నికల నిబంధనలకు లోబడే ఓట్ల లెక్కింపు
-అత్యంత పకడ్బందీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టాలి
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )
జిల్లాలో నిర్వహించనున్న రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.
నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల్లో అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ నైస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను పరిశీలించారు. ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని, వార్డు వారీగా ఓట్ల లెక్కింపు క్రమబద్ధంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు రోజున ఉదయం 6 గంటలకల్లా సిబ్బంది తమ తమ కౌంటింగ్ కేంద్రాలకు హాజరు కావాలని ఆదేశించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభించి, అనంతరం పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా బ్యాలెట్ బాక్సులను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరవాలని తెలిపారు. ప్రతి 25 ఓట్లను ఒక కట్టగా తయారు చేసి, లెక్కించాలన్నారు. చెల్లిన ఓట్లను మాత్రమే సంబంధిత అభ్యర్థి గుర్తు ఉన్న బాక్సుల్లో వేయాలని సూచించారు. చెల్లని ఓట్లను గుర్తించి



ప్రకటించే పూర్తి బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. మొత్తం కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికల నిబంధనలకు లోబడి, పారదర్శకంగా సాగాలని ఆదేశించారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 8 టేబుళ్లు ఏర్పాటు చేసి, ప్రతి టేబుల్‌కు ముగ్గురు చొప్పున మొత్తం 24 మంది కౌంటింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఒక్కో రౌండ్‌లో 8 వార్డుల చొప్పున లెక్కింపు జరిపి, మొత్తం 3 రౌండ్లలో పూర్తిస్థాయి ఫలితాలు ప్రకటించనున్నట్లు తెలిపారు.కల్వకుర్తిలో 8 టేబుళ్లు ఏర్పాటు చేసి 24 మంది అధికారులు, కొల్లాపూర్‌లో 7 టేబుళ్లు ఏర్పాటు చేసి 21 మంది అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు మొత్తం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరుగుతుందని పేర్కొన్నారు.
కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, మూడంచెల భద్రత కల్పించడం, స్ట్రాంగ్ రూముల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్ట్రాంగ్ రూములను కూడా తనిఖీ చేసి భద్రతా ఏర్పాట్లను సమీక్షించినట్లు చెప్పారు.
అభ్యర్థులు మరియు వారి ఏజెంట్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఏవైనా అభ్యంతరాలు లేదా సందేహాలు తలెత్తిన పక్షంలో వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఓట్ల లెక్కింపును ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని కలెక్టర్



బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తహసీల్దార్ తబితా రాణి తదితరులు పాల్గొన్నారు

# కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన 4 లేబర్ కోడ్ ల రద్దుకై సిఐటియు ర్యాలీ

కొల్లాపూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి
పట్టణ పరిధిలో ఉన్న ఆర్డీవో కార్యాలయం నుండి అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు కార్మికులకు మరణ శాసనంగా చర్చిల జీవో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని గురువారం రోజు ఆర్డిఓ కార్యాలయం నుండి సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ చివరస్త లో వారికి ఉన్న సమస్యల పైన ప్రభుత్వానికి వివరించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వము తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025 సంవత్సరము బి.వి. జి. శ్రీరామ్ జి చట్టం విత్తన సవరణ బిల్లు. ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎంలు ప్రభుత్వానికి తెలియపరిచారు. రాజ్యాంగ విలువల కాపాడుకుందాం కార్మిక రైతు సంఘాలు భారత రాజ్యాంగ విలువలను






ద్వస్వం చేసేందుకు ప్రయత్నిస్తున్న బిజెపి ప్రయత్నాలను అడ్డుకుందామని సిఐటియు అధ్వారంలో కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయం నుండి ఎన్టీఆర్ చివరిస్తూ వరకు ర్యాలీగా నిర్వహించారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సర్వత్రిక సమ్మె జరుగుతుంది ఈ సందర్భంగా కొల్లాపూర్ లో సిఐటియు ఆదివారంలో కార్మిక చట్టాల సవరణ ద్వారా భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ సమానత్వం భద్రత వంటి అంశాలను దస్వం చేసేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రల ప్రయత్నాలను కార్మిక వర్గం ఐక్యతగా ఉండి అడ్డుకోవాలన్నారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకున్న స్వేచ్ఛ లేకుండా కనీస వేతనాలు పొందే ఆర్థిక సమానత్వం లేకుండా ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వానికి నిరసనలుగా వ్యక్తం చేశారు. రాజ్యాంగ వ్యతిరేక చట్టాలను వ్యతిరేకించాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వానికి కార్మిక సంఘాలు ధర్నాలు రాస్తారోకాలను చేసే కేంద్ర ప్రభుత్వము ఇచ్చిన జీవోలు రద్దు చేయాలని సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డాయి. నాడు సామ్రాజ్య వాదులతో పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేయడం అన్యాయం అన్నారు కేంద్ర కార్మిక సంఘాలతో కనీసం చర్చలు లేకుండా సమిష్టి భాగ్యస్వామ్యం లేకుండా ఏకపక్షంగా కార్మిక చట్టాలను రద్దు చేసి రాజ్యాంగ మౌలిక స్వరూపాలాన్ని బంధం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. ఒకవైపు కార్మిక చట్టాలను రద్దు చేసి మరోవైపు దేశ రైతన్న కార్పొరేట్ కారణ శక్తులకు అప్పుజెప్పేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తుందని వివరించారు, దేశభక్తి ధర్మ ముసుగులో కార్మికుల సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రజల ఉపాధికి గండి కొట్టే విధంగా తీసుకువచ్చిన బిల్లులను తీసుకువచ్చి ప్రజల జీవన ప్రమాణాలను తగ్గించే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు, లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను యధా విధంగా కొనసాగించాలని ప్రభుత్వ రంగ స్థలాల ప్రైవేటీకరణ ఆపాలని కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రతీ కార్మికుడికి కనీస వేతనం 26 వేల ఇవ్వాలని గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఉపాధి కూలీలకు కనీస కూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని జాతీయ విత్తన విద్యుత్ బిల్లులను తక్షణమే ఉపసాహారించుకోవాలని ర్యాలీలో కేంద్ర ప్రభుత్వాన్ని నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో సిఐటియు బృందం అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి కౌంటింగ్ ప్రక్రియకు సర్వం సిద్ధం

-ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
-ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ కేంద్రంలోని మినీ స్టేడియంలో గల ఇండోర్ ప్లేగ్రౌండ్ లో ఏర్పాటు చేస్తున్న ఓట్ల లెక్కింపు కౌంటర్లను నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మినీ ఇండోర్ భవనంలో నేడు జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం చేస్తున్న ఏర్పాట్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించి ఎలక్షన్ ఇంచార్జ్ రాజేందర్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ ఇంజనీర్ నాగ శివ అధికార్లకు కౌంటింగ్ ఏర్పాట్లపై తగిన సూచనలు ఇచ్చారు.
బుధవారం మున్సిపాలిటీలో 16 వార్డులకు గాను 15 వార్డులకు మాత్రమే పోలింగ్ నిర్వహించడం జరిగిందని, అందుకుగాను 15 వార్డుల ఓట్ల లెక్కింపు కోసం ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం శుక్రవారం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభమై మొదటగా పోస్టల్ బ్యాలెట్స్ ని లెక్కిస్తారున్నారు. తర్వాత ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఒకటి నుండి 8 వార్డులు వన్ బై వన్ వరుసగా ఒకటో రౌండ్లో కౌంటింగ్ జరుగుతుందని, రెండవ రౌండ్లో 9 నుండి 16




వాడుల ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఒక టేబుల్ కు ఒక ఆర్వో,సూపర్వైజర్లు ఇద్దరు అసిస్టెంట్లతో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని,
మధ్యాహ్నం 1 గంటల వరకు రెండవ రౌండ్ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయి వార్డుల వారి ఫలితాలు వెలువడే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే శుక్రవారం ఉదయం మినీ స్టేడియం గ్రౌండ్లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నడంతో స్ట్రాంగ్ రూమ్ భవనానికి 200 మీటర్ల దూరం వరకు పోలీసుల ఆంక్షలు ఉంటాయని అందుకు స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఉంటుందని,ఎన్నికల అధికారి జారీ చేసిన పాసులు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ హాలు అనుమతి ఇస్తారని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు జాగ్రత్తలతో పోలీసు బందోబస్తు ఉంటుందని ఎన్నికల అధికారి తెలిపారు.

# తెలంగాణలో సర్పంచ్‌లకు కొత్త అధికారాలు

- అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత సర్పంచ్‌లకు
- అక్రమాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం
- సర్పంచ్ ఛైర్మన్‌గా 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
- పౌష్టికాహార నాణ్యత, పంపిణీని తనిఖీ చేయనున్న ఈ కమిటీ
- పిల్లలు, గర్భిణులకు పోషకాలు అందేలా చూడటమే లక్ష్యం

కొల్లాపూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి
తెలంగాణలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించి ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.
పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నట్లు ప్రభుత్వ సమాచారం.గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగాగాడిత ప్పింది.చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ సమాచారం.ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు.
ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ




కమిటీ ప్రధాన విధి అని రాష్ట్ర ప్రభుత్వ సమాచారం.

## జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో ఓవరాల్ ఛాంపియన్‌గా ధన్వాడ మండల్

ధన్వాడ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా స్థాయి సీఎం కప్–2026 క్రీడాపోటీలు స్థానిక కొండాపూర్ పీఎం శ్రీ గిరిజన గురుకులంలో ఘనంగా నిర్వహించబడ్డాయి బాస్కెట్‌బాల్ నెట్‌బాల్ ఫుట్‌బాల్ సాఫ్ట్‌బాల్ హ్యాండ్‌బాల్ అట్యాపట్యా మరియు చెస్ క్రీడాంశాలలో జరిగిన ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన సుమారు 120 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబర్చారు పోటీలను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు డా ఎం రామ్మోహన్ గౌడ్ తెలిపారు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈ నెల 20 నుంచి 23 వరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు





నారాయణపేట జిల్లా తరఫున ఎంపిక చేసినట్లు తెలిపారు
పోటీల్లో ఫుట్‌బాల్ విభాగంలో ధన్వాడ మొదటి స్థానం మక్తల్ రెండో స్థానం సాధించగా నెట్‌బాల్‌లో ధన్వాడ ప్రథమ స్థానం గుండుమల్ ద్వితీయ స్థానం దక్కించుకుంది హ్యాండ్‌బాల్‌లో ధన్వాడ మొదటి దామరగిద్ద రెండో స్థానాలు పొందాయి అట్యాపట్యా విభాగంలో ధన్వాడ ప్రథమ స్థానం మక్తల్ ద్వితీయ స్థానం సాధించాయి ఇతర క్రీడాంశాల్లో కూడా జిల్లా జట్లను ఎంపిక చేశారు అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ధన్వాడ మండలం ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది ఈ కార్యక్రమంలో జిల్లా డీవైఎస్ఓ శెట్టి వెంకటేష్ గ్రామ సర్పంచ్ భీమయ్య గ్రామ పెద్దలు శేఖర్ రెడ్డి ఎంపీడీవో ఎంఈఓ గాయత్రి గిరిజన జిల్లా ఏజీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి జిల్లా నెట్‌బాల్ సంఘం అధ్యక్షులు శెట్టి రమేష్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఫుట్‌బాల్ కార్యదర్శి భాను కిరణ్ కొండాపూర్ రెజ్లింగ్ సెక్రటరీ రవి గురుకుల ప్రిన్సిపల్ రాజారాం వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి బయలుదేరిన శివ స్వాములు

### ఆటపాటలతో అంగరంగ వైభవంగా శివ స్వాములు

కొల్లాపూర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ పట్టణ పరిధిలో వివిధ కాలనీల నుండి శివ స్వాములు గురువారం రోజు దేవాలయా సన్నిధిలో శ్రీశైల మల్లన్న స్వామి దర్శనానికి గురుస్వాముల ద్వారా ఇరుముడి వేయించుకుని తలపైన మొక్కుబడులను పెట్టుకొని శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరిన స్థానిక శివ స్వాములు. కొల్లాపూర్ జగజీవన్ రావు విగ్రహం సెంటర్ లో డీజే సౌండ్ సిస్టం తో శివయ్య పాటలతో ఆటపాటలతో శివ స్వాములు అంగరంగ వైభవంగా సంబరాలు



చేసుకుంటూ శివమాలలో ఉన్న దీక్షను శ్రీశైల మల్లికార్జున స్వామి కి సమర్పించడానికి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి బయలుదేరిన శివ స్వాములు.

## కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో నిషేధాజ్ఞలు అమలు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, (ప్రజా జ్యోతి) :** బుధవారం రోజున జరిగిన మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నేడు జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట ప్రాంతాల్లో కౌంటింగ్ నిర్వహిస్తుండడంతో శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా కౌంటింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బి.ఎన్.ఎస్. ఎస్సి.ఆర్.పిసి 163 ప్రకారం ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా చేరడం నిషేధించడం జరిగింది. ఈ నిషేధం శుక్రవారం ఉదయం 6 గంటల నుండి మరుసటి రోజు అనగా 14 తారీఖు ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుందని ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ హెచ్చరించారు.

## పాఠశాలలో స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ




**శాయంపేట ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి :** మండలంలోని పత్తిపాక జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు చిట్టి రెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి జ్ఞాపకార్థం సతీమణి చిట్టి రెడ్డి భాగ్యలక్ష్మి కుమారుడు చరణ్ రెడ్డి కుమార్తె సీమా రెడ్డి 20 వేల విలువగల స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. అదేవిధంగా 2025లో 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఒక్కొక్కరికి 15 వందల రూపాయలు చొప్పున బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ ఆఫీసర్ భువనేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదివి భవిష్యత్తులో స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ బిక్షపతి స్కూల్ హెడ్ మాస్టర్ మాధవి ప్రైమరీ హెడ్మాస్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు విజయ్ రఘు రమాదేవి విజయ్ కుమార్ సర్పంచ్ ఐలయ్య 8వ వార్డు మెంబర్ గడ్డమీది హారతి కరుణాకర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం సత్తయ్య మృతి తీరని లోటు

పరు పాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో గురువారం ఖమ్మం సత్తయ్య అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి కుమార్, పార్టీ ముఖ్య నాయకులు కిషన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ స్కూల్ అన్నువల్ స్పోర్ట్స్ మీట్

**ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు**




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ స్కూల్లో నిర్వహించిన అన్నువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనా బాను, అక్బర్ ఖాన్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల, పాఠశాల కరెస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ ఉపసర్పంచ్ శ్రీజ, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.





### కార్మిక సంఘాల ఆధ్వర్యంలో

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె






- పట్టణంలో కార్మిక వర్గం భారీ ప్రదర్శన
- నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**నర్సంపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మె చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా నర్సంపేట పట్టణంలో బిఆర్టియు,ఏఐఫ్టు (న్యూ) ఏఐటీయూసీ సీఐటీయూ ఐఎఫ్టియు,టీయూసీ సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం యాకూబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేష్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వరు,హమాలీ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మినారాయణ లు మాట్లాడుతూ ఎన్నో పోరాటాల త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్పొరేటు బహుళ జాతి యాజమాన్యాలకు ఉపయోగపడే విధంగా 4 లేబర్ కోడులను తీసుకువచ్చారని కనీస వేతనం అమలు చేయాలని,కార్మికుల హక్కుల రక్షణ కోసం ఉన్న చట్టాలను సవరణలు చేయడం సరికాదని రైతాంగం హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న విధంగా కార్మికుల కూడా ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కలువల లలిత కార్యదర్శి సంధ్య సిఐటియు పట్టణ కార్యదర్శి కందికొండ రాజు టీయూసీ నాయకులు రాజు ఏఐటీయూసీ నాయకులు నాగులు ఏఐఎఫ్టియు నాయకులు మంద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ అభ్యర్థులు ఏజెంట్లు నిర్ణీత సమయానికి

# కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే పెద్ది**




**నర్సంపేట టు ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ఏజెంట్లతో సమావేశం నిర్వహించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్నా ప్రజలందరికీ నా కృతజ్ఞతలు. ఈ ఎన్నికలలో విజయంకోసం పోరాటం చేసినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థు లకు, కార్యకర్తలకు, శ్రేణులకు, నాయకులకు నా అభినందనలు, శుభాకాంక్షలు. తెలిపారు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటువేశారు. ఈ ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది.రేపు ఎన్నికల కౌంటింగ్ జరుగుతుంది కావున అభ్యర్థులు,ఏజెంట్లు నిర్ణిత సమయానికి కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలి.లెక్కింపు వద్ద అభ్యర్థులు, ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల, పోలిస్ల ఒత్తిళ్లను తట్టుకొని బి ఆర్ ఎస్ పార్టీ విజయం కోసం పోరాటం చేసినా అభ్యర్థులకు, పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, నాయకులకు నా అభినందనలు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు,30 వార్డుల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.



## కనకదుర్గమ్మ గుడి ప్రహరీ గోడ టైల్స్ పనులకు 1లక్ష 50 వేల రూపాయలతో పనులు

**ఫరూపాటి శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జెతురం తండా గ్రామం విద్యానగర్ తండాలో స్థానిక గ్రామస్తుల వినతి మేరకు కనకదుర్గ గుడి కి ప్రహరీ గోడ, టైల్స్ తదితర నిర్మాణ పనులు అడుగగా తక్షణమే స్పందించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక లక్ష యాభై వెయ్యిలు రూపాయలు ఖర్చు పెట్టి ప్రహరీ గోడ, టైల్స్ నిర్మాణ పనులు చేపిస్తున్న సందర్భంగా, ఈ రోజు గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్మాణ పనులను పరిశీలించిన SRR ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి స్థానిక నాయకులు అయిన నేతవత్ మన్సుర్, నేతవత్ శ్రీధర్, నేతవత్ రాజేష్, నేతవత్ యాదయ్య, జాటోత్ బాద్రు, జాటోత్ శ్రీను, జాటోత్ రమేష్, నేతవత్ భీమ్లా, రవి, వెంకన్న, ప్రవీణ్, వెంకన్న, చిన్న వెంకన్న, సోమన్న, రాజేష్, రామోజీ, మురళి, లచ్చిరాం, పాల్గొన్నారు.



## ఏకాగ్రతే విద్యార్థులకు విజయ రహస్యం..

**మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ**





**పర్వతగిరి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** ప్రతి విద్యార్థికి ఏకాగ్రతే విజయ రహస్యమని మాజీ ఐపీఎస్ అధికారి సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. పర్వతగిరి మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ వరంగల్ మరియు పర్వతగిరి మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కొరకు చేపట్టిన ప్రేరణ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటే భయం వీడాలని ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సిద్ధమై వాటిని ఆనందంగా ఎదుర్కోవాలని అన్నారు. పరీక్షలకు సంసిద్ధంగా లేని విద్యార్తె పరీక్షలంటే ఆందోళన చెందుతారని అన్నారు. ప్రతి విద్యార్థి నిత్యజీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే ముందుగా క్రమశిక్షణను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల కొరకు రోటరీ క్లబ్ వారు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన వరంగల్ విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సంసిద్ధులు అవ్వాలని వంద శాతం ఉత్తీర్ణతని సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. జీవితంలో కొన్ని రోజుల కష్టపడితే జీవితాంతం సుఖంగా ఉండవచ్చని అన్నారు. రోటరీ క్లబ్ వరంగల్ ప్రెసిడెంట్ శివప్రసాద్ మాట్లాడుతూ పర్వతగిరి మండలంలో రోటరీ క్లబ్ విద్యార్థుల కొరకు చేస్తున్న కార్యక్రమాలను తెలిపారు. కార్యక్రమం అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పర్వతగిరి 21 మంది విద్యార్థులకు రోటరీ క్లబ్ వరంగల్ వారి సహకారం తో అందించిన సైకిళ్లను మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, సంపాదకులుగా డాక్టర్ మడత భాస్కర్, మరియు పాఠశాల బృందం రూపొందించిన పాఠశాల మాస పత్రిక "అక్షర వాహిని" జేడీ లక్ష్మీనారా యణ చేతుల మీదుగా ప్రారంభించారు. పర్వతగిరి కస్తూర్బా పాఠశాల పూర్వ విద్యార్థిని ధరావత్ నికిత ఉన్నత చదువుల కొరకు రోటరీ క్లబ్ వరంగల్ వారిచే ఏర్పాటి చేసిన ఆర్థిక సహకారాన్ని జెడి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా విద్యార్థినికి అందించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి వ్యవహరించగా కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ జి. ఎల్లరాజు, శ్రీకాంత్, డి. నరసింహా రావు, రవీందర్, రాజయ్య, సుధాకర్, పర్వతగిరి మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల చట్టాలు రద్దు చేయాలంటూ కదం తొక్కిన కార్మికులు



**పర్వతగిరి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మికులు పర్వతగిరి మండల కేంద్రంలో చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైందని తెలిపారు. సమ్మె విజయవంతానికి సమస్త కార్మిక లోకం కదిలింది. కార్మికుల గొంతుకలు ఒక్కటై నినాదాలతో హోరెత్తించారు. ఐకమత్యంతో సమ్మెను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికను పంపామన్నారు. స్థానిక పెట్రోల్ బంక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, రైతుఆధ్వర్యంలో కార్మికులు భారీర్యాలీ చేపట్టారు. ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకురాలు గజ్జల మౌనిక వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాదాసి యాకోబు కెవిపిఎస్ మండల నాయకులు పోడేటి దయాకర్ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల అధ్యక్షులు నకర కంటి రామచందర్ మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీమ్వర్కర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వరంగ సంస్థలు పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, ప్రజాధనంతో నిర్మించుకున్న , రైల్వేలు, బ్యాంకులు, ఎల్ఐసి, రక్షణ రంగం, గనులు, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు అప్పనంగా అప్పగిస్తే సహించేది లేదన్నారు. కార్మికులకు కనీస వేతనం ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జిల్లా రమేష్ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు మండల కో కన్వీనర్ జిల్లా స్వరూప, లక్ష్మీ భవాని, జ్యోతి,మంగ, సునీత, సుల్తానా, అరుణ, లలిత, వనిత ప్రేమలత సామ్రాజ్యం, శారద సుమిత్ర,రజిత, సుగుణ, గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు రాపాక భాస్కర్, ఒగ్గు మల్ల రామ్ సాగర్, చీదురు రజిని బాబు, రైతుసంఘం మండల అధ్యక్షుడు బానోతు మోహన్, ఆశా కార్యకర్తలు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బంద్‌లో కాంగ్రెస్ ధర్నా




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను నిరసిస్తూ భారత్ బంద్‌లో భాగంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ, ధర్నా నిర్వహించారు.డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ నాయకులు, మేయర్ గుండు సుధారాణి తదితరులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు.నాలుగు కొత్త లేబర్ కోడ్‌ల రద్దు, ప్రైవేటీకరణ నిలిపివేత, కనీస వేతనం 26,000 అమలు, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ వంటి డిమాండ్లు ఉంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ భవన్‌లో గురువారం రోజున రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో 30 మంది టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కిట్లను రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ "ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరపున 30 మంది టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు (పౌష్టికాహార పదార్థాలు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు) దాతలు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వాసవి ఫెర్టిలిటీ హాస్పిటల్: డా. రాకేష్ వాసవి రెడ్డి, వంగ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ : డా. వంగ హేమంత్ రెడ్డి సహకారంతో జులై నెల నుండి ఆరు నెలల పాటు ప్రతి నెలా 30 మందికి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ ఇప్పటివరకు 6 నెలలు పూర్తీ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, టిబి బాధితులు, టిబి విభాగం సిబ్బంది మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎండాకాల త్రాగునీటి ఎద్దడి నివారణకు

## ముందస్తు ప్రణాళిక





**ఎల్కతుర్తి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** రాబోయే ఎండాకాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ఎల్కతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో త్రాగునీటి వనరుల పరిస్థితిని సమీక్షించి బోర్వెల్ ఓవర్ హెడ్ ట్యాంకులు పైపులైనుల మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. అధికారులు గ్రామాల వారీగా నివేదికలు సమర్పించి సమస్యలు మరియు అవసరాలపై చర్చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలములోని అన్ని గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు అలాగే ఆర్డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్, గ్రేడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, మండల గ్రామ పంచాయతీ అధికారి సిహెచ్ రవి, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ అనురాగ్ తదితర అధికారులు హాజరయ్యారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి: తాటికొండ సీతయ్య

## మెయిన్ రోడ్డుపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిరసన ధర్నా

తుంగతుర్తి, ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి): పంట పెట్టుబడికి సాయం కోసం రైతులకు అందించే పంట సాయం యాసంగి పంటకి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన ధర్నా నిర్వహించి మాట్లాడారు. యాసంగి సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని



విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. పంట సాయం అందకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పుచేసి తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు కాని హామీలిచ్చి అన్ని వర్గాలను మోసం చేసిందని, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రైతులను పట్టించుకోకుంటే తగిన గుణపాఠం తప్పదని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో వెంపటి, రావులపల్లి సర్పంచ్ లు తప్పెట్ల ఎల్లయ్య, చింతకుంట్ల మనోజ్, బీఆర్ఎస్ నాయకులు దొంగరి శ్రీనివాస్, గాజుల యాదగిరి, మల్లేపాక రాములు,గోపగాని రమేష్ గౌడ్, సింహాద్రి, మల్యాల రాములు, ఆంగోతు నరేష్, కొండగడుపుల నాగయ్య, దాసు, నాగమల్లు, తూము బిక్షం, వివిధ గ్రామాల వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ముత్తయ్య కుటుంబానికి 10,000 అందజేత

ఆలేరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కోటగిరి ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ



సభ్యులను గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పారునంది భాస్కర్ పరామర్శించి 10000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి,గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి,ఆలేరు మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, కొల్లూరు ఉప సర్పంచ్ గాజుల దశరథ, మాజీ సర్పంచ్ శంకరయ్య, వార్డు మెంబర్ మస్తాన్ సీనియర్ నాయకులు లక్ష్మణ్, అంజయ్య, బాలస్వామి, రాములు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డైరెక్టర్ మంజులకి సన్మానం

ఆలేరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల ను కరుణం బ్రహ్మన సంఘం రాష్ట్ర



నాయకులు బండారి రాంప్రసాద్ గురువారం వారినీ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమకాలీన సామాజిక అంశాలు మరియు మానవ విలువలపై కవితలు రాస్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

# మహిళను వేధించిన కేసులో ముద్దాయి కి 6 నెలల జైలు శిక్షతో పాటు జరిమానా

తుంగతుర్తి, ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి): మహిళను వేధించిన కేసులో ఒక వ్యక్తికి 6నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేల రూపాయల జరిమానా విధిస్తూ తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా గురువారం తీర్పునిచ్చారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళను 2017 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన దయ్యాల లింగయ్య వెంటపడి అడ్డగించి వేధించి తన కోరిక తీర్చమని చెయ్యి పట్టి లాగగా సదర్ మహిళా కేకలు వేయడంతో అతను అక్కడి నుంచి పారిపోయాడని తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో నాడు కేసు పెట్టగా అప్పటి ఎస్సై యదేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చార్జి సీటు దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె లక్ష్మణ్ నాయక్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదించగా తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా వాదనలు విని ముద్దాయి కి 6 నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసులో కోర్టు కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ ను అధికారులు అభినందించారు.

# కేంద్రం తీసుకొచ్చిన 4 కార్మిక చట్టాలను రద్దు చేయాలి

- ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి
- ఉద్యోగ భద్రత లేని లేబర్ కోడులను ఉపసంహరించాలి
- కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమ్మె
- సమ్మెకు ఏఐటీయూసీ, సి పియుఎస్ఐ సిపిఐఎం సిఐటియు, అంగన్వాడి, వివిధ కార్మిక సంఘాల యూనియన్ల మద్దతు

తుంగతుర్తి, ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త కార్మిక చట్టాలు, భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు వామపక్షాల ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలు పాల్గొని అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వామపక్ష నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని, కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ 4 లేబర్ కోడ్ లను మార్చటాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారికి తగిన ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని



రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. నరేంద్ర మోడీ అధికారులకు వచ్చిన వెంటనే అసంఘటిత సంఘంలో పనిచేసే 45 కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత కల్పించే విధంగా ఈఎస్ఐ, పిఎఫ్, లాంటి ఇతర ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని మండిపడ్డారు. ఇవి ఏవి కల్పించకపోగా నాలుగు లేబర్ కోడ్ ల అమలతో 45 కోట్ల సంఘటిత అసంఘటిత కార్మికుల వారి కుటుంబాలు చితికి పోయేలా కార్పొరేట్లు లాభాలు పోగేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం మార్గం సుగమం చేసిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నియంత్రిత్వ దౌర్జన్యపూరితంగా కేంద్ర ప్రభుత్వం తమ చేతులకు తీసుకొని మార్చి వేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తీసుకువచ్చిన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, ఏ ఐ టి యు సీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, సిఐటియు జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరు శ్యాంసుందర్, ఏఐటిసి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి, పాల్వాయి పున్నయ్య బొంకురి ఎల్లయ్య, మనోజ్,అంగన్వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, సుమిత్రా దేవి, స్వరూప, వివిధ కార్మిక సంఘాల నాయకులు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు

# యూరియా ఆన్లైన్ విధానం రద్దు చేయాలని రైతుల ధర్నా

ఆలేరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి యూరియా కోసం ఫోన్ ద్వారా ఆన్లైన్ విధానం ద్వారా బుక్ చేసుకోవడం రద్దు చేయాలని పాత పద్ధతితోనే కొనసాగించాలని కోపరేటివ్ బ్యాంకు ముందు రైతులు ధర్నా నిర్వహించారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కోఆపరేటివ్ బ్యాంకు ముందు రైతులందరూ యూరియా గురించి ఫోన్ ద్వారా బుక్ చేసుకోవాలని ప్రభుత్వం ఈ డిమాండ్ ను తీసుకురావడం జరిగిందని గ్రామాల నుండి వచ్చిన రైతులందరూ ఫోను యాప్ ద్వారా బుక్ చేసుకోవడం ఇది మంచి పద్ధతి కాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా





కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ పాత పద్ధతిని కొనసాగించాలని బ్యాంకు ముందు రైతులందరూ ధర్నా చేపట్టడం దానికి సిపిఐ పార్టీ సంఘీభావం తెలిపింది అన్నారు. రైతులకు యూరియా ప్రభుత్వం సరఫరా చేస్తున్న సందర్భంగా ఫోన్ యాప్ ద్వారా ఆన్లైన్ బుక్ చేసుకోవడం రైతులందరికీ ఫోన్లు లేకపోవడం రైతులకు అంతంత మాత్రమే చదువులు రావడం వల్ల ఈ యాప్లు ఎలా చేసుకోవాలో అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. పాస్ బుక్కులు బ్యాంకుల్లో ఉన్నాయి పాస్ బుక్ లో నెంబరు చెప్పమని అనగా రైతులు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని ఈ శిష్టాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే యూరియాని ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు స్వామి, గణేష్ ,ఓదయ, ఐలయ్య, బిక్షపతి, స్వామి జాను తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో కార్మిక సమ్మె - కేంద్ర కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా



జరుగుతున్న కార్మిక సమ్మెలో భాగంగా భూదాన్ పోచంపల్లిలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఐఎఫ్టియు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కేజీబీవీ నాన్–టీచింగ్ కార్మికులతో కలిసి ఈ సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మిక చట్టాలు కార్మిక హక్కులను దూరం చేసే ప్రయత్నమని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ఈ చట్టాల ద్వారా క్రమంగా తొలగిస్తున్నారని అన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 నుంచి 14 గంటలకు పెంచే అవకాశం కల్పించడం, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కును పరిమితం చేయడం, నిరసనలు–సమ్మెలపై ఆంక్షలు విధించడం వంటి అంశాలు ఈ చట్టాలలో ఉన్నాయని ఆయన ఆరోపించారు. కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడం కోసం సమష్టి పోరాటం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, కొత్త బాబు, పోతగల బాలయ్య, కట్ట కవిత, చుక్క రాజేశ్వరి, అణువు లక్ష్మమ్మ, దేవరాయ లక్ష్మి, పొట్ట శోభ, శాపాల లావణ్య, సుర్వి హేమవతి, మాధురి, నాగమణి, లత, గిరిజ, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక చట్టాల రద్దే లక్ష్యం మోత్కూరు లో సమ్మెకు మద్దతు

## బొల్లు యాదగిరి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

మోత్కూరు ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. కేంద్రం



తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చెయ్యాలని, నిరంకుశ పాలనను నిరశిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం రోజున మోత్కూర్ పట్టణం అంబేద్కర్ చౌరాస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు, పాషిస్ట్ నిరంకుశ పాలనను నిరషిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని, ఈ సమ్మె కేవలం కార్మిక సంఘాల హక్కులకు సభందించినది మాత్రమే కాదని, దేశ ప్రజలందరు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారాల కోసం జరుగుతుందని అన్నారు. రైతాంగం పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా కొత్త విత్తనచట్టం, నూతన విద్యుత్ బిల్లు చట్టం సవరణ తేవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికుల పనిహక్కును కాలరాస్తుందని, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు విఫలమైనయని విమర్శించ్చారు. మహిళలపై రోజు రోజుకు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని, మనువాద బ్రహ్మనీయ బావజాలంతో దళితులపై దాడులు, ప్రభుత్వ రంగం ఎప్పుడు ప్రైవేటు పరం అవుతుందో నని ప్రభుత్వఉద్యోగులు, సమస్త రంగాలలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే కార్మిక కర్షక, రైతు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కితీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రాచకొండ రాములమ్మ, సీఐటీయూ మండల నాయకులు మెంట ఎల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కె శ్రీను, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కూరెళ్ళ నరసింహ,కందు కూరి నర్సింహా, గుండు లక్ష్మి, దప్పు లింగమ్మ, పందుల రాములు, నల్ల అండాలు, కూరేళ్ళ అనూష, అరవింద్, కూరేళ్ళ అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం తీసుకొచ్చిన 4 కార్మిక చట్టాలను రద్దు చేయాలి

- ఉద్యోగ భద్రత లేని లేబర్ కోడులను ఉపసంహరించాలి
- కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమ్మె

గుండాల, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలు, భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా రైతు, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గుండాల మండల కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్థానిక బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు దీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం అన్యాయమని, వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించి, వారికి పూర్తి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 45 కోట్ల మంది కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సామాజిక భద్రతా పథకాలు అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు.నాలుగు లేబర్ కోడ్ల అమలుతో సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికులు మరియు వారి కుటుంబాల





జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. కేంద్ర–రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉన్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తన ఆధీనంలోకి తీసుకుని మార్పులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు, గ్రామపంచాయతీ కార్మికులు ఇటుకల పరుశరాములు, ఎల్లయ్య, అన్నెపర్తి గిరి, యాదమ్మ, ఇందిర, వెంకటేశం, రాజు, ఆశా వర్కర్ సిబ్బంది సుజాత, శోభ, కళమ్మ, నజ్మా, భాగ్య, నవనీత, ఐలమ్మ, రేణుక, యాదలక్ష్మి, రామా, కళమ్మ, సుమలత, కవిత, అరుణ, జయలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం..

## సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నాంపల్లి, ఫిబ్రవరి,12(ప్రజా జ్యోతి): దేశ ప్రజల రెక్కల కష్టంతో పోగుబడ్డ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు దోచి పెడుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించడం కోసం కార్మిక వర్గం ప్రజలు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.గురువారం నాంపల్లి మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ నిరసన ర్యాలీ, రాస్తారోకో అనంతరం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో పోగుపడ్డ ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేటు పెట్టుబడిదారులకు దోచిపెట్టడం కోసమే పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చారని విమర్శించారు. వందేళ్ళ క్రితం ఏ హక్కులు లేని నాడే సాధించుకున్న కార్మిక వర్గం ఉన్న




హక్కుల్ని తీసేస్తే బీజేపీ ప్రభుత్వానికి శంకర్ గిరి మాన్యాలు తప్పవని హెచ్చరించారు.11 ఏళ్ల బిజెపి పాలనలో కార్మిక వర్గం మే కాదు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలందరి మీద వారి సంక్షేమం మీద తీవ్రమైన దాడి బిజెపి చేస్తుందని ఈ విధానాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పేరుతో వ్యవసాయ కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ఒక స్కీమ్ తెచ్చారని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ విధానాలు మార్చుకోకపోతే మరిన్ని సుదీర్ఘకాల సమ్మెలు సమరశీల పోరాటాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రామవత్ కవిత భవానిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు అబ్బన బోయిన వెంకటయ్య, రేవెల్లి శివ బుడిగ యాదగిరి కొమ్ము కొండలు నల్లగంటి కృష్ణయ్య బచ్చనబోయిన లక్ష్మయ్య, బుషిపాక వెంకటయ్య,, గంటేల రవి, గాదెపాక మరియమ్మ,, తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపద పెట్టుబడి దారులపాలు చేస్తున్న మోదీ

## సార్వత్రిక సమ్మె లో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ,ఫిబ్రవరి 12,( ప్రజాజ్యోతి ): కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడిదారులైన అధాని,అంబానీల పాలు చేస్తున్నట్లు సిఐటియు జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం సార్వత్రిక సమ్మెలో భాగంగా పట్టణం లోని స్థానిక రైల్వే,ఎల్ఐసి, బ్యాంక్, సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో లావాదేవీలు పూర్తిగా స్తంభించిపో యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని



విధానాలకు మోడీ ప్రభుత్వం చట్టాలు అమలు చేస్తుందని, ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానమని దీన్ని వెనక్కి తిప్పి కొట్టాలని ఆయన కోరారు. అదేవిధంగా కార్మికులను తొలగించే హక్కును కూడా యజమాన్యాలకి కట్టబెట్టారని ఇది దుర్మార్గమైన చర్యని అన్నారు.పోరాటాలతో కార్మికుల హక్కులు సాధించుకోవాలని ఆయన కోరారు. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నల్ల చట్టాలను పెట్టుబడి దారులకు అనుకూలంగా తయారు చేస్తున్నారని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారని ఇది సహించరానిది అని అన్నారు. సంపదకు మూలమైన 80 శాతం గా ఉన్న కార్మికులు, రైతుల పొట్టగొట్టే విధానాలను కేంద్ర ప్రభుత్వం అవలంబి స్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, రామ్మూర్తి,లక్ష్మీనారాయణ,రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మంగారెడ్డి,రైల్వే హమాలి సంఘం నాయకులు రెడ్యానాయక్,బధ్య నాయక్, ఎల్ఐసి నాయకులు బాలస్వామి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల వద్ద తూ.చా తప్పకుండా నిబంధనలు పాటించాలి

- నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఎలాంటి విజయవత్సవ ర్యాలీలకు అనుమతి లేదు
- 163 బి ఎన్ ఎస్ ఎస్ చట్టము పటిష్టంగా అమలు
- ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరి పాటించాలి

**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 12** పోలీస్ కమిషనర్ వెల్లడినిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు -- 2026 లో జరిగిన రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ఓట్ల లెక్కింపు తేది: 13-02-2026 నాడు ఈ దిగువ తెలియజేసిన ప్రాంతాలలో కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, భీమ్‌గల్ తరువాత నిజామాబాద్ పోలీస్ మిషనరేట్‌లో మేయర్ చైర్‌పర్సన్‌ల ఎన్నికల ప్రక్రియ 16-02-2026న ఉన్నది.కావున నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజాశాంతి, శాంతి మరియు ప్రశాంతతను కాపాడాలనే ఉద్దేశ్యంతో, పరిస్థితిని సమీక్షించిన తరువాత, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపిఎస్., నిజామాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ చట్టం మరియు 163 బిఎన్ఎస్ఎస్ చట్టంలోని సెక్షన్ 22 (1) (డి) నుండి (ఎఫ్) మరియు 22 (2) (ఎ) నుండి (ఇ) మరియు 22 (3) కింద నాకు ఇవ్వబడిన అధికారాన్ని వినియోగించుకుని, ఈ క్రింది నిషేధ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. 1. పైన పేర్కొన్న (4) ప్రదేశాల పరిమితుల్లోని లెక్కింపు కేంద్రం నుండి 5 కిలోమీటర్ల వ్యాసార్థంలో (05) లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడడాన్ని నిషేధం2. (05) లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడడాన్ని మరియు ఏ విధమైన ఊరేగింపులను నిర్వహించ రాదు, పూర్తిగా నిషేధం3. విజయోత్సవ ర్యాలీ, బైక్ ర్యాలీ, పటాకులు కాల్చడం నిషేధించబడింది. 4. ప్రజా రహదారులపై లేదా బహిరంగ ప్రదేశాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించే లేదా ప్రజలకు అసౌకర్యం, చికాకు లేదా ప్రమాదాన్ని కలిగించే వ్యక్తులు గుమిగూడడాన్ని నిషేధం5. ముందస్తు అనుమతి లేకుండా నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి బహిరంగ సమావేశాలు మరియు ఊరేగింపులు నిర్వహించడాన్ని నిషేధించడం జరిగింది. 6. వివిధ వర్గాలు లేదా వ్యక్తుల మధ్య మతపరమైన వైరం లేదా ద్వేషాన్ని సృష్టించే లేదా చట్టాన్ని లేదా చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే లేదా భంగం కలిగించే నేరానికి దారితీసే చిత్రాలు, ఫ్లెక్సీలు, చిహ్నాలు, ప్లకార్డులు లేదా ఏదైనా ఇతర వస్తువులను ప్రదర్శించడం, ప్రసంగించడం, సంజ్ఞ చేయడం లేదా అనుకరించడం, లేదా వ్యాప్తి చేయడం నిషేధించబడింది. 7. ఊరేగింపులు, పెద్ద సమావేశాలు లేదా సమావేశాలలో వ్యక్తులు కౌంటింగ్ కేంద్రం నుండి ఒక కి.మీ. వ్యాసార్థంలో జెండాలు, లాఠీలు, తుపాకీలు లేదా దాడి లేదా రక్షణ కోసం ఆయుధాలుగా ఉపయోగించగల ఏవైనా ఇతర ఆయుధాలతో లేదా లేకుండా కర్రలను తీసుకెళ్లడాన్ని నిషేధించడం జరిగింది. 8. రహదారులు, బహిరంగ ప్రదేశాలు మరియు ప్రజలు రద్దీగా ఉండే ఇతర ప్రదేశాలలో షామియానాలు, పందళ్లు, ఖన్నత్ వంటి తాత్కాలిక నిర్మాణాలను నిర్మించడాన్ని నిషేధం గలదు. 9. ముందస్తు అనుమతి లేకుండా ఏదైనా సంస్థ, ప్రజా సభ్యులు మొదలైన వారు మైకులు/పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ వాడటం, వాహనాల ద్వారా హారన్ వాడటం నిషేధం గలదు. 10. సంగీతం, పాటలు పాడటం లేదా ప్రసంగాలు లేదా స్పీకర్లు లేదా ఇతర వాయిద్యాల ద్వారా ప్రసారం చేయడాన్ని నిషేధించడము జరిగింది. ఇట్టి ఉత్తర్వులు ఈ దిగువ తెలియజేసిన వారికి మాత్రమే మినహాయింపు గలదుఎ) విధుల్లో ఉన్న పోలీసు అధికారులు (హోం గార్డు మరియు ఎస్ పి ఓ లతో సహా)బి) విధుల్లో ఉన్న సైనిక/పారా సైనిక సిబ్బందిసి) విధుల్లో ఉన్న ఎన్నికల అధికారులు. పైన పేర్కొన్న ఆదేశాలను ఉల్లంఘించిన ఏ వ్యక్తి అయినా బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజలకు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము. ఇట్టి ఉత్తర్వులు తేది : 13-02-2026 ఉదయం 0600 గంటల నుండి 17-02-2026న ఉదయం 0600 గంటల వరకు అమలులో ఉంటుంది.

## సిరికొండలో శ్రీ లంక రామలింగేశ్వర స్వామి శివరాత్రి మహోత్సవాలకు శ్రీకారం

- మూడు రోజుల పాటు పల్లకి సేవ, జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



**నిజామాబాద్ రూరల్: ఆగస్టు, 12( ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలోని శ్రీ లొంక రామలింగేశ్వర ఆలయ ఉపకేంద్రంలో మహాశివరాత్రి మహోత్సవాలు గురువారం దీపారాధనతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణం భక్తుల సందోహంతో కళకళలాడింది. వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, శివనామస్మరణతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు దండాల నాగరాజ్ పంతులు మాట్లాడుతూ, శివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, రుద్రపారాయణాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 15, 16, 17 తేదీలలో మూడు రోజుల పాటు పల్లకి సేవ కార్యక్రమం మరియు జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. పల్లకి సేవ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గ్యామ శోభన్, అవధూత గంగాధర్, కంచెట్టి లక్ష్మీనారాయణ, బాదాల సంతోష్, పారి పెల్లి రాజు కుమార్, మాజీ సర్పంచ్ ఎన్నం రాజారెడ్డి, పారి పెల్లి బినిల్, కనగందుల శేఖర్, మారుతి, బోయిడి ప్రకాష్, కానపురం రవి, తాళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బోయిడి ప్రకాష్, మంజుల, శాల రమేష్, వారి పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ పరిసరాలను విద్యుద్దీపాలతో అలంకరించగా, భక్తుల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను ఆకట్టుకోనున్నాయి. భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ వారు తెలిపారు.

## కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

- కౌంటింగ్ నిర్వహించు కేంద్రం వద్ద ట్రాఫిక్ మళ్లింపులు
- జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 12. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పురస్కరించుకుని, పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయ గోడౌన్ యందు కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లో భద్రతా కారణ దృష్ట్యా మరియు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నేడు ట్రాఫిక్ డైవర్షన్ విధిస్తున్నట్లు జిల్లా పోలీస్ శాఖ ప్రకటించింది.

**ట్రాఫిక్ ఆంక్షల వివరాలు:**

సమయం: ఉదయం 5:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు.

**పూర్తిగా నిలిపివేయబడే మార్గాలు:**

కలెక్టర్ ఆఫీస్ మలుపు: ఫ్రోబెల్స్ స్కూల్ నుంచి వడ్లూరు వెళ్లే మార్గంలో కలెక్టర్ ఆఫీస్ మూల మలుపు నుండి వాహనాల కలెక్టర్ ఆఫీస్ వచ్చే వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిపివేయబడతాయి. రామారెడ్డి రోడ్‌లోని గుమస్తా కాలనీ మూల మలుపు నుంచి కలెక్టర్ ఆఫీస్ మరియు ఎస్పీ కార్యాలయాల ముందున్న 100 ఫీట్ల రోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిపివేయబడతాయి.

**యథావిధిగా కొనసాగే మార్గాలు:**

కామారెడ్డి పాత బస్టాండ్ నుంచి వడ్లూరు--పోసానిపేట వెళ్లే రోడ్డులో రాకపోకలు యథావిధిగా కొనసాగుతాయి. కామారెడ్డి నుంచి గార్గుల్--రామారెడ్డి వెళ్లే రోడ్డు కూడా రాకపోకలు యథావిధిగా కొనసాగుతాయి. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, వాహనదారులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరుతున్నాము. పైన పేర్కొన్న సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుని ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని కోరారు.

## మెండోరా గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహణ





**మెండోరా :ఫిబ్రవరి /12 (ప్రజా జ్యోతి)** మెండోరా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించగా, ఉప సర్పంచ్ మిట్టపల్లి రాజేశ్వర్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై చర్చ జరిగింది. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న కార్యక్రమాలు, పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యాలు, వీధి దీపాలు, రహదారుల మరమ్మతులు వంటి అంశాలను గ్రామ ప్రజలకు వివరించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పింఛన్లు, ఇళ్ల పథకం, ఉపాధి హామీ పనులు మరియు ఇతర సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను గ్రామ సభలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో గ్రామ సభలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రజల భాగస్వామ్యం వల్ల గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని సర్పంచ్ తెలిపారు.

**పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతిపత్రం ఇచ్చిన మాజీ సర్పంచ్**

తమకు రావలసిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్-ఉపసర్పంచ్ లక్ష్మీ - రాజ రెడ్డి, వారి హయాంలో జరిగిన ఎన్ బి ఖర్చుల ప్రకారం వారికి రావలసిన బకాయిలను చెల్లించాలని నూతన సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై సర్పంచ్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం ప్రకారం వచ్చిన నిధులను ఇందులో తాము చేసిన పనులు కూడా ఉన్నాయని, ఇకముందు చేసే పనులు కూడా చూసుకొని, వారి బకాయిలను సరి చేస్తామని సర్పంచ్ , పంచాయతీ కార్యదర్శి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ చిరంజీవి, కంప్యూటర్ ఆపరేట్ రాకేష్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

- టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ పిలుపు



**ధర్పల్లి: ఫిబ్రవరి /12 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలోటి యు సి ఐ ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2020 25 విత్తన సవరణ బిల్లు ఎల్ఐసి లో 100% విదేశ పెట్టుబడును అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలు ఉపసంహరించాలని కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానా లు వెనక్కి తీసుకోవాలని, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం రోజున, ధర్పల్లి మండల కేంద్రంలో గాంధీ చౌక్ లో టెడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) ఆధ్వర్యంలో సమ్మె చేయడం జరిగింది. ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ మాట్లాడుతూ మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడుల రద్దుకై పోరాడాలని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకునేంతవరకు పోరాడుతామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడుల అమలుతో 40 కోట్ల సంఘటిత అసంఘటిత కార్మికులు వారి కుటుంబాలు చితికిపోయేలా కార్పొరేట్ల లాభాలు పోగేసుకోవడానికి మార్గం సుగమం చేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసహరించుకోవాలని కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు ఐక్యంగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అనిస్, తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) మండల అధ్యక్షులు ఒ ఆశన్న, ప్రధానకార్యదర్శి ఒ.సాయన్న, ఏఐపికెఎంఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఇ రమేష్, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్, జిపి వర్కర్స్ నాయకులు జె విలాస్, టీ జగన్, బి భోజన్న, బి చందర్, జె సులోచన, డి శారదా, ఆర్ సాయమ్మ,అనిస్ టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి. తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్



**బాల్కొండ ఆర్ సిప్రజా జ్యోతి ఫిబ్రవరి 12** నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఈరోజు దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల సమ్మెలో భీమ్గల్ పట్టణంలో అంగన్వాడీ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు భారీ ర్యాలీ ధర్నా నిర్వహించటం జరిగింది. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి, అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం మరియు ఉపాధి హామీ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులకు పెట్టుబడిదారుల వద్ద వెట్టి చాకిరి చేయించాలని సిద్ధపడి, ఎంతోమంది అనేక పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వి బి జి రాంజీ స్కీమును తెచ్చి రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతూ నిర్ణయించటం మూలంగా గ్రామీణ పేదలు మరింత పేదరికంలోకి నెట్టబడతారని ఇది వికసిత్ భారత్కు ఎట్లా దారితీస్తుందని ఆయన అన్నారు అదేవిధంగా విద్యుత్ సవరణ బిల్లును, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను తదితర వినాశకరా చట్టాలను తీసుకొచ్చి శ్రమజీవులపై దాడి చేస్తుందని ఆయన అన్నారు వీటి మూలంగా అసంఘటిత మరియు కుటుంబాలు నష్టపోతారని ఆయన అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు ఎంత ఉండాలో, ఎన్ని గంటల పని ఉండాలో, జపాలు పెట్టుబడిదారులే నిర్ణయిస్తారని పద్ధతుల్లో కార్మిక చట్టాలను సవరించటం ఈ ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందో అర్థమవుతుందని అన్నారు అంగన్వాడి ఉద్యోగులను కార్మికులుగా గుర్తించకుండా కనీస వేతనాలు అమలు జరపటం లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, ఉపాధి హామీ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు మీకు సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా అధ్యక్షులు, కే దేవగంగు, ప్రాజెక్టు నాయకులు జ్యోతి, ప్రమీల, గంగ లక్ష్మి జయంతి స్వరూప, భాగ్య, వసంత మంజుల యమునా చంద్రకళ తదితరులతోపాటు మున్సిపల్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కలకలం రేపిన దొంగ ఓటు - ప్రజాస్వామ్యానికి శాపం

- మున్సిపాలిటీ ఎన్నికలు ఇంత ఖరీదా
- ఒక్కో ఓటుకు 2000/- నుంచి 5000/- పై మాటే?
- ఖరీదైన మద్యంతో, చుక్క ముక్క?
- గత పది రోజుల నుండి జరుగుతున్న తతంగం
- ప్రతి పదిమందికి ఒక నాయకుడు ఇంచార్జ్
- దొంగ ఓటు ఎక్కడినుండి వచ్చింది?
- ఒక్క దొంగ ఓటుతో ఎన్నికల ప్రక్రియ తలకిందులు
- ఇలాంటి చర్యలతో భ్రష్టు పట్టనున్న ప్రజాస్వామ్య విలువలు





**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి)** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఎన్నికల ప్రక్రియ కొంతమంది నీచ రాజకీయాల వల్ల అభాసుపలయింది. కామారెడ్డి జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అధికార యంత్రాంగానికి, క్షేత్రస్థాయి సిబ్బందికి ఎయప్పటికప్పుడు దిశా నిర్దేశం చేశారు. కామారెడ్డి,బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద లలో గత పది రోజులుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కామారెడ్డి మున్సిపాలిటీలో బుధవారం జరిగిన ఎన్నికల్లో దొంగ ఓటు కలకలం రేపింది. ఇది జిల్లా యంత్రాంగానికి పెను సవాలుగా మారింది. జిల్లా కేంద్రంలో జరిగిన ఈ సంఘటన స్థలానికి ఏఎస్పీ చైతన్య రెడ్డి, సిఐ నరహరి రామన్, [illegible] హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని దొంగ ఓటు కలకలాన్ని సద్దుమణిగించారు. ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉందా? లేక ప్రతిపక్షాలను తట్టుకోలేక ఎవరైనా చేసిన కుట్ర? ఇటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదని ప్రతి చోట ఆధార్ కార్డు లింక్ చేసినప్పటికీ, సాంకేతిక పరిజ్ఞానం దూసుకుపోతున్న కాలంలో దొంగ ఓటు ఎలా వచ్చింది అనేది పట్టణ ప్రజలకు పెద్ద ప్రశ్నల మిగిలింది. ఈ ఘటన జరగడానికి కారకులు ఎవరు. ఇంటింటి ప్రచారంలో భాగంగా రెవెన్యూ శాఖ క్షేత్రస్థాయి సిబ్బందిని పంపించి ఓటరు పేరు, ఆధార్ కార్డు,ఫోన్ నెంబరు పరిశీలించి సర్వే నిర్వహించారు. ఎంతో పకడ్బందీగా నిర్వహించిన ఈ సర్వేలను తలకిందులు చేస్తూ దొంగ ఓటు ఎలా వేశారు. అనేది అధికారులు ఛేదించాల్సిన చిక్కుముడి. ఈ ఓటు వెనకాల ఉన్నది అధికారులా?రాజకీయ పార్టీలా? ఇదిలా ఉండగా 9వ వార్డులో ఓటమి భయంతో బిజెపి నాయకుడిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం ప్రజాస్వామ్య విలువల్ని కాలరాయడమే. కామారెడ్డి మున్సిపాలిటీలో 49 వార్డులు, ఎల్లారెడ్డిలో 12 వార్డులు, బాన్సువాడ లో 19 వార్డులు, బిచ్కుంద లో 12 వార్డులు మొత్తం జిల్లాల్లో 92 వార్డులలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల పోలింగ్ శాతం 69.48% పోలింగ్ జరిగింది.

## ఘనంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు

**జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి** జక్రాన్ పల్లి మండల కేంద్రంలో ని అంబేద్కర్ విగ్రహం వద్ద నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండి పద్మ సత్యం గార్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో రూరల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ సొప్పరి వినోద్, మైనార్టీ అధ్యక్షులు అక్బర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నట్ట తిరుపతి వార్డు మెంబర్ బాబు, ప్రభాకర్ సూరి, అనిల్, కార్తీక్, శోభన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్మిక వ్యతిరేక విధానాల పై సమ్మె



**కమ్మర్‌పల్లి ఫిబ్రవరి 12,ప్రజా జ్యోతి,** దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా కమ్మర్ పల్లి గ్రామపంచాయతీ ముందర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షురాలు వి, సతక్క మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అట్లాగే నాలుగు కోడులుగా నాలుగు విభజించడాన్ని రద్దు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాస్ లైన్ కమ్మర్ పల్లి మండల కార్యదర్శి బి అశోక్ మాట్లాడారు ఈ నిరసన కార్యక్రమంలో మండలము లోని అన్ని గ్రామాల పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ మెన్, ఎలక్ట్రికల్స్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది, రామాంజనేయులు, రాజేందర్, పోచన్న, గంగారం తదితరులు పాల్గొన్నారు

## తునికి నల్ల పోచమ్మ
# ఆలయ టెండర్ ఆదాయం 52 లక్షల 80, వేలు




**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి12** మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ జాతర ఉత్సవాలను 2026 ను పురస్కరించుకొని గురువారం పర్యవేక్షణ అధికారి రవికుమార్, ఆలయ ఈవో రంగారావు ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంలో కొబ్బరికాయల టెండర్ 18 లక్షల 35 వేలు తునికి గ్రామానికి చెందిన తాళ్ల వెంకటరెడ్డి, దక్కించుకున్నాడు ఓడి బియ్యం, అమ్మవారి చీరలు వేలం పాటను ఎనిమిది లక్షల 5 వేలు తునికి గ్రామానికి చెందిన రామ్ కిషోర్ రెడ్డి దక్కించుకున్నాడు .ఆలయ ప్రాంగణంలోని మడిగలు (షెటర్స్) ఈ వేలం పాటలో ఒకటవ షేట్టర్ ను తునికి గ్రామానికి చెందిన చెల్లా ప్రశాంత్ ,3,లక్షల 5 వేలకు దాక్కించుకున్నాడు. 2 వ షేటర్. మూడు లక్షల 15 వేలకు గ్రామానికి చెందిన మల్లేశం , దక్కించుకున్నాడు. మూడవ షట్టర్ 3 లక్షల 80 వేలకు తునికి గ్రామానికి చెందిన మధుసూదన్ గౌడ్ దక్కించుకున్నాడు. అలాగే నాలుగవ షటర్ ( డబ్బా) రెండు లక్షల 35 వేల రూపాయలకు తునికి గ్రామానికి చెందిన భిక్షపతి దక్కించుకున్నారు. టెంట్ హౌస్ వేలంపాటను 13 లక్షల 60 వేల కు తునికి గ్రామానికి చెందిన మాణిక్య రెడ్డి దక్కించుకున్నాడు, వెహికల్ పార్కింగ్ వేలం పాటలో 45 వేలకు తునికి గ్రామానికి చెందిన మధు దక్కించుకున్నాడు, ఈ ఆదాయాన్ని బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని ఈవో రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, శ్యాంరాజు, రామకృష్ణ రేనోవేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కుందలి శేఖర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, సాయ గౌడ్ నారాయన్ రెడ్డి, గ్రామ పెద్దలు కొండల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడి , అమర్ సింగ్, రహీం మాణిక్య రెడ్డి, చెల్ల మల్లేశం, ప్రభాకర్ చారి, సాయిలు ,మహేందర్ రెడ్డి మధు గౌడ్ ,ప్రవీణ్ గౌడ్,పర్వతాలు, వీరేశం గౌడ్ ,గ్రామ ప్రముఖులు టెండర్ పటాదారులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారాలకు 20
# గుంటలు భూమి కేటాయించాలి
– తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్‌లు



**కొల్చారం (ప్రజాజ్యోతి) పిబ్రవరి12:** శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా కొల్చారం మండలంలో 20 గుంటల భూమి కేటాయించాలంటూ గురువారం మండలం లోని బంజారా సర్పంచ్ లు తహసీల్దార్ శ్రీనివాస్ చారికీ వినతి పత్రం అందజేశారు.మా గోర్ బంజారా తరపున సేవాలాల్ మహారాజ్ జయంతి జరుపుకోవడానికి స్థలం కేటాయిస్తే సమస్యల పట్ల సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. వస్త్రం తండా సర్పంచ్ మాలవత్ వినోద్, ఉపసర్పంచ్ రామావత్ సంతోష సుధాకర్ ,నాయిని జలాల్పూర్ సర్పంచ్ దేవుజా నాయక్, సీతారాం తండా సర్పంచ్ కమల మోహన్, ఉప సర్పంచ్ శివ రవీందర్ నాయక్, అంబుర్య నాయక్, కిషన్, లోక్య ,జగన్ ,పాండు, రమేష్, శ్రీను, బన్సీలాల్ తదితరులు ఉన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** పటాన్ చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలలో బుధవారం రోజు జరిగిన ఎన్నికల కౌంటింగ్ ను నేడు నిర్వహించడానికి ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు,జిన్నారం మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు జిన్నారం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గడ్డపోతారం మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు చెట్ల పోతారం ఉన్నత పాఠశాలలో గుమ్మడిదల మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు గుమ్మడిదల రామాలయం రహదారిలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంద్రేశం మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు పెద్దకంజర్ల గ్రామ శివారులో ఉన్న గోపాల్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో, ఇస్నాపూర్ మున్సిపాలిటీ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఇస్నాపూర్ లో నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు

## అంతారం జెడ్పీహెచ్ఎస్
# హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం




**మునిపల్లి పిబ్రవరి 12 ప్రజాజ్యోతి:** సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న అంతారం జడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణం మన అందోల్ శాసనసభ్యులు మరియు వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ సహకారంతో పెండింగ్ లో ఉన్న ప్రహరీ గోడ పనుల నూతనంగా ఎన్నికైనటువంటి అంతారం గ్రామ సర్పంచ్ బంగారుగళ్ల పవిత్ర ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ ఉప్పరి ప్రభు సాగర్ , వార్డు సభ్యులు జి. సుజాత గౌడ్ యం.నర్సింలు యం.విట్టల్. బి. నర్సింలు గ్రామ అధ్యక్షులు మైపాల్ రెడ్డి యూత్ అధ్యక్షులు మణిరత్నం యన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ శివకుమార్ గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు కే. మల్లన్న పటేల్ జి. జ్ఞానేశ్వర్ పటేల్ బి. శ్రీనివాస్ పాటిల్ కే. మధు కుమార్ ఉప యం పి టి సి లక్ష్మయ్య యం డి.వాయిద్ మియా వి. శ్రీనివాస్ యం.విట్టల్ యం. రాజు గారు మాజీ వార్డ్ నెంబర్ బి. మాణిక్యం గారు యన్. జ్ఞానేశ్వర్ కే. జ్ఞానేశ్వర్ బి. ప్రభాకర్ పి .లక్ష్మణ్ జీ. మోహన్ జి. విట్టల్ జి. శ్రీనివాస్ శివ స్వాములు +. సాయికుమార్ కె. పాండు ఏ. విట్టల్ తదితరులు పాల్గొనడం జరిగింది!

# ప్రజాస్వామ్యంపై అవగాహన అవసరం
కుకునూరుపల్లి పాఠశాలలో మాక్ పార్లమెంట్ నిర్వహణ




**కొండపాక, ఫిబ్రవరి 12: (ప్రజా జ్యోతి ):**-విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. గురువారం కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎం శ్రీ పాఠశాల కార్యక్రమాల భాగంగా నిర్వహించిన ఈ మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు పార్లమెంట్ నిర్వహణ విధానాన్ని ఆచరణలో చూపించారు. స్పీకర్‌గా విద్యార్థిని హరిప్రియ బాధ్యతలు నిర్వహించగా, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతలు, ఎంపీల పాత్రలను ఇతర విద్యార్థులు పోషించారు. వివిధ ప్రజా సమస్యలను సభలో చర్చిస్తూ స్పీకర్‌కు వివరించిన తీరు ఆకట్టుకుంది.ఎంఈఓ సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి. రాజయ్య, సాజిత్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కొండి మల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, హేమలత పర్యవేక్షించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ప్రజాస్వామ్య వ్యవస్థపై స్పష్టమైన అవగాహన కలిగిందని తెలిపారు.మాక్ పార్లమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రతి మహిళల ఆర్థికంగా ఎదగాలి
– మహిళల సాధికారత అవగాహన కార్యక్రమం – బీరంగూడలో టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలకు చట్టాలపై అవగాహన





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికార కేంద్రం ఆధ్వర్యంలో మహిళల సాధికారత లక్ష్యంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పడావో కార్యక్రమంలో భాగంగా బీరంగూడలోని శక్తి సదన్‌లో టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళల హక్కులు, భద్రత, చట్టపరమైన రక్షణ అంశాలపై వారికి సమగ్ర సమాచారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యురాలు సౌజన్య మాట్లాడుతూ, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పలు చట్టాలను అమలు చేస్తోందని తెలిపారు. పోష్ చట్టం పేరెంటల్ కేర్, డొమెస్టిక్ వైలెన్స్ యాక్ట్, సైబర్ నేరాలు, సైబర్ మోసాలు, ఆర్థిక స్వావలంబన, పోక్సో చట్టం వంటి కీలక అంశాలపై ఆమె కూలంకషంగా వివరించారు. ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకుని అవసరమైనప్పుడు చట్టపరమైన సహాయం పొందాలని సూచించారు.మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొంటూ, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టైలరింగ్ వంటి నైపుణ్య శిక్షణల ద్వారా స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని ప్రోత్సహించారు. సైబర్ మోసాల నుంచి జాగ్రత్తలు తీసుకోవడం, అనుమానాస్పద లింకులు, కాల్స్‌కి స్పందించకూడదని సూచించారు.ఈ సందర్భంగా స్వధార్ గృహంలో ఉన్న ఇన్‌మేట్స్‌కు బీబీబీపీ (బేటీ బచావో బేటీ పడావో) ఎంపవర్‌మెంట్ కిట్స్‌ను పంపిణీ చేశారు. మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో శక్తి సదన్ ఇంచార్జి సుజాత, డీఎంసీ పల్లవి, జీఎస్ విశాల తదితర అధికారులు, సిబ్బంది, శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో గర్జించిన కార్మిక లోకం
– నూతన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్
– బీఆర్టీయు ఆధ్వర్యంలో 500 ద్విచక్ర వాహనాలతో భారీ నిరసన ర్యాలీ
– ఎమ్మెల్యే జీఎంఆర్‌తో కలిసి పాల్గొన్న బిఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నూతన నాలుగు లేబర్ కోడ్ చట్టాల ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం బిఆర్టీయు రాష్ట్ర కార్యదర్శి నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఐలా కార్యాలయం నుండి పాషా మైలారం పారిశ్రామిక వాడ వరకు 500 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలో ఖండం లోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో నూతన కార్మిక చట్టాల బిల్లు అమలు అయితే కార్మిక లోకం అణచివేతకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రాథమిక హక్కులను సైతం కాలరాసేలా నూతన చట్టాలు రూపొందించారని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టాల అమలులో పునరాలోచించకపోతే కార్మిక లోకం నుండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, బిఆర్టీయు జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు, నర్రా బిక్షపతి, ఆయా పరిశ్రమల కార్మిక నాయకులు లక్ష్మారెడ్డి, మాధవ రావు, భాస్కర్ రెడ్డి, సతీష్, శివ, సురేష్. రమేష్. తిరుపతి గౌడ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.


# బీజేపీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలి
– సీఐటీయూ జిల్లా కోశాధికారి భాస్కర్
– విద్యుత్ సవరణ, వివిజి రామ్ జి, విత్తన సవరణ, ఎల్ఐసిలో విదేశీ పెట్టుబడి చట్టాలు రద్దు చేయాలి






**తొగుట ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా తోగుట మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 2025 విద్యుత్ సవరణ చట్టం, విబి జి-రామ్ జీ, విత్తన సవరణ, ఎల్ఐసి లో వంద శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని, కార్మికులను కట్టు బానిసలుగా చేసి పెట్టుబడిదారులకు, పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్లకు మేలు చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే వీరోచితంగా పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మిక వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందనీ విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి విబి జి-రామ్ జీ స్కీమ్ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందనీ, విద్యుత్ సవరణ బిల్లు-2025, విత్తన సవరణ చట్టం, ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి లాంటి మరిన్ని వినాశకరమైన చట్టాలను, బిల్లులను తీసుకొచ్చి శ్రమజీవులపై దాడి చేస్తుందని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా ఉన్న శ్రామిక వర్గాలను మోసం చేస్తుందన్నారు. కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ల అమలుతో 40 కోట్ల సంఘటిత, అసంఘటిత కార్మికులు, వారి కుటుంబాలు చితికిపొయ్యేలా, కార్పొరేట్లు లాభాలు ప్రోగేసుకోడానికి మార్గం సుగమం చేసిందనీ, కేంద్ర, రాష్ట్ర ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నియంతృత్వ, దౌర్జన్యపూరితంగా కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని మార్చి వేసిందనీ ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ సిఫారసులను కూడా విస్మరించిందన్నారు. బ్రిటీష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం -1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మికుల హక్కుగా పొందారని, కానీ ఈ లేబర్ కోడ్లతో కార్మికులు సంఘం పెట్టే హక్కు, సంఘటితమయ్యే హక్కు, నిరసనలు, సమ్మె చేసే హక్కులపై ఉక్కుపాదం మోపారని, ఉద్యోగ భద్రత పట్ల యాజమాన్యాలకున్న అన్ని బాధ్యతలను తొలగించారని, హైర్ అండ్ ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి పర్మినెంట్ ఉద్యోగాలకు మంగళం పాడారనీ, కోర్ యాక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్ట్ కార్మికులను నియమించుకోవడం చట్టపరం చేయడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.ప్రవీణ, తొగుట మండల కన్వీనర్ ఏ.వసంత, శ్యామల, స్వప్న, వారమ్మ, దేవమ్మ, వరవ్వ, భాగ్య, లక్ష్మి, హేమలత, సాబేర, లావణ్య, మాణిక్యం, నర్సింలు, మల్లేశం, శ్రీనివాస్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# ఘనపురంలో బైండ్ల సంఘం భవనం ప్రారంభం
– బైండ్ల సంఘాల బలోపేతానికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి



**తొగుట ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి):** తొగుట మండలం ఘనపురం గ్రామంలో బైండ్ల సంఘం భవనంను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి ప్రారంభించారు. అనంతరం బైండ్ల సంఘం సభ్యులతో కలిసి అక్కం స్వామి మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో బైండ్ల సంఘం నాయకుల సహకారం తో సంఘం భవనానికి స్థలాన్ని కొనుగోలు చేసి భవనాన్ని నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సంఘ భవనానికి బైండ్ల రాజయ్య, బైండ్ల బుచ్చిరాజు, బైండ్ల నర్సింలు, బైండ్ల యాదగిరి, బైండ్ల పరశురాములు, బైండ్ల రామస్వామి ల సహకారం తో భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. బైండ్ల సంఘం భవన నిర్మాణానికి సహకరించిన దాతలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం భవనానికి తన వంతు సహాయంగా టెంట్ సామాగ్రిని అందజేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజులలో తన వంతుగా మరిన్ని సహాయ సహకారాలు అందజేస్తానని వారికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బైండ్ల సంఘం కోశాధికారి అన్నిమల్ల రవీందర్ బైండ్ల మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా మండల, గ్రామ ప్రజలపై ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వాలు తమను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి తమ ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మరుపల్లి ఫర్షరాములు గౌడ్, రాజాగౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఓట్ల లెక్కింపు నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

-విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజే సౌండ్ సిస్టమ్‌లపై పూర్తిస్థాయి నిషేధం
- సెక్షన్ 144 అమలు - వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా మునిసిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జిల్లాలోని నాలుగు మునిసిపల్ పట్టణాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో పోలీస్ బందోబస్తు విస్తృతంగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాల్లో విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, ఊరేగింపులు, బాణాసంచా కాల్చడం, డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధించబడినట్లు ఎస్పీ స్పష్టం చేశారు. ఫలితాలు వెలువడిన అనంతరం కూడా ప్రజలు సంయమనం పాటించాలని, ఎలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడవద్దని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల సమీప ప్రాంతాల్లో నిర్దిష్ట పరిధిలో క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ( సి ర్ పి సి) సెక్షన్ 144 అమల్లో ఉంటుందని తెలిపారు. ఈ సెక్షన్ అమలులో ఉన్న సమయంలో ఐదుగురికి మించి గుమికూడడం, నినాదాలు చేయడం, లౌడ్ స్పీకర్లు, డీజేలు, సౌండ్ బాక్స్‌లు లేదా ఇతర శబ్ద విస్తరణ పరికరాల వినియోగం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనుమానాస్పద కదలికలపై పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలను నియమించగా, సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, డీజే యజమానులు, ఈవెంట్ నిర్వాహకులు వారి అనుచరులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ శాంతియుతంగా, సజావుగా పూర్తయ్యేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె కోరారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లు పూర్తి



- ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రారంభం
- కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి12 (ప్రజా జ్యోతి): మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, శాంతియుతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని ఎస్ఏపీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో సమావేశమై భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని ఆదేశించారు. కౌంటింగ్ కేంద్ర పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమల్లో ఉంటుందని, అనుమతి పొందిన సిబ్బంది తోపాటు అభ్యర్థుల ఏజెంట్లకే ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలోని 34 వార్డుల కౌంటింగ్ కోసం 12 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి టేబుల్‌కు ఒక సూపరింటెండెంట్, ఇద్దరు అసిస్టెంట్లు సహా ముగ్గురు సిబ్బందిని నియమిస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ హాల్‌లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లకు అనుమతి ఉండదని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమై, నిర్ణీత దశలవారీగా కొనసాగుతుందని తెలిపారు. తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ బ్యాకప్ వంటి మౌలిక వసతులు సమకూర్చాలని సూచించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కౌంటింగ్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌తో పాటు మీడియా ద్వారా ప్రకటించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రం సింహా రెడ్డి, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎస్ఐ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలతో మమేకం







- సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్
- సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవం
- అభివృద్ధికి అండగా - భద్రతకు భరోసాగా..

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సైబరాబాద్ మెట్రోపాలిటన్ చట్టం ప్రకారం 2003లో స్థాపించిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్,వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ ప్రాంతానికి సేవలందిస్తున్న ప్రముఖ అర్బన్ పోలీసింగ్ వ్యవస్థగా నిలిచిందని గుర్తుచేశారు. నాటి తొలి సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఎం. మహేందర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారని,ఈ 23 ఏళ్ల ప్రస్థానంలో ప్రాంత అభివృద్ధిలో పోలీసుల కష్టం, స్వేదం, త్యాగం కీలక పాత్ర పోషించాయన్నారు. సైబరాబాద్ లో నిర్మించిన ప్రతీ కట్టడంలో, జరిగిన ప్రతి అభివృద్ధి పనుల్లో సైబరాబాద్ పోలీసుల సేవలు చిరస్థాయిగా, అజరామరంగా నిలిచిపోయాని, జాతీయ పతాకం సాక్షిగా ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.సాంకేతికతను వినియోగిస్తూ ఆధునిక పోలీసింగ్‌లో సైబరాబాద్ కమిషనరేట్ దేశ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని సీపీ తెలిపారు. పునర్విభజనల నేపథ్యంలో, జనాభా,విస్తీర్ణం ఆధారంగా కోర్ అర్బన్ రీజన్ ని మూడు జోన్లుగా విభజించడం జరిగిందని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌తో సమన్వయం పెంచుతూ పోలీస్ స్టేషన్లు, డివిజన్లను మున్సిపల్ వార్డులు, సర్కిళ్లకు అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు.సైబరాబాద్ పోలీసులు టెక్నాలజీ ఆధారిత కమాండ్ కంట్రోల్ సిస్టమ్స్, సైబర్ క్రైమ్ దర్యాప్తులు, ట్రాఫిక్ నిర్వహణ, కమ్యూనిటీ పోలీసింగ్, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయన్నారు. సైబరాబాద్ పోలీసుల ప్రొఫెషనల్ నైపుణ్యాలకు జాతీయ స్థాయి పురస్కారాలు లభించాయన్నారు.సైబరాబాద్ ప్రాంతం దేశ జీడీపీకి గణనీయంగా తోడ్పడుతున్నదని, ఐటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఫార్మా, బయోటెక్నాలజీ, ఎంఎస్ఎంఈలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, రియల్ ఎస్టేట్ రంగాల వృద్ధికి పోలీసులు కల్పించే భద్రతే పునాది అని సీపీ స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు భద్రతా వ్యవస్థ బలోపేతం అయ్యిందని,23 ఏళ్ల ప్రగతి ప్రతిబింబించే ప్రత్యేక వీడియోను ఆవిష్కరించినున్నట్లు తెలిపారు. అలాగే, సైబరాబాద్ ఇప్పటివరకు కమిషనరేట్‌లో సేవలందించిన మాజీ పోలీస్ కమిషనర్లను సన్మానించనున్నట్లు తెలిపారు.సైబర్ నేరాలు, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయని సీపీ తెలిపారు. యుద్ధాల కంటే రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి, వ్యాపారం, పనుల కోసం వచ్చిన లక్షలాది మంది వలస కార్మికుల భద్రత, సంక్షేమం పోలీసుల బాధ్యత అని చెప్పారు. వారికి ఇన్సూరెన్స్, మెడికల్ కేర్ వంటి సదుపాయాలు నిబంధనల ప్రకారం అందించాల్సిందేనని, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సేవ, ప్రవర్తన ద్వారా ప్రజల విశ్వాసం గెలవాలని, 'కమ్యూనిటీ కనెక్ట్' కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు పోలీసులు తోడుగా ఉన్నారన్న భరోసా కల్పించాలని అన్నారు. సైబరాబాద్ లో ప్రత్యేక నేర విభాగాలు, సైబర్ ఎన్ ఫోర్స్ మెంట్ యూనిట్లు, ప్రజలతో భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా భద్రతను మరింతగా బలోపేతం చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో భాగంగా సీపీ ఆఫీసు ప్రాంగణంలో సీపీ మొక్క నాటారు. అనంతరం ధీర, వీర, ధృవ, భీమ, రాఖీ, తేజ, మౌని, లైకా పోలీసు జాగిలాల గౌరవ వందనం సమర్పించాయి. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పోలీసు సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఫార్మేషన్ డే సందర్భంగా నార్సింగి సైకిల్ ట్రాక్ పై ప్రజలతో కలిసి పోలీసులు ప్రజలతో కలిసి సైక్లింగ్ చేశారు.సైబరాబాద్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో.. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయగా, రాయదుర్గం పోలీసులు మణికొండ ప్రభుత్వ పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. జీడిమెట్ల, మేడ్చల్ పరిధిలో పోలీసులు ఆసుపత్రులు, ఆశ్రమాలను సందర్శించి రోగులకు, మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై పలు అవగాహన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్, ఎస్‌ఓటీ డీసీపీ శోభన్ కుమార్, ట్రాఫిక్-1 డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్ డీసీపీ సంజీవ్, ఇతర ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ రైల్వే ఓవర్ బ్రిడ్జిలపై కేంద్రమంత్రికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినతి



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (ఆర్‌ఓబీలు) తో పాటు రైల్వే అండర్ బ్రిడ్జిలు (ఆర్‌యూబీలు) నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని కోరుతూ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి న్యూఢిల్లీలోని రైల్ భవన్‌లో రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్నని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గత సంవత్సరం శంకరపల్లి ప్రాంతానికి విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి కూడా ఇదే అంశంపై వినతిపత్రం అందజేశామని గుర్తుచేశారు. నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రజల సౌకర్యార్థం పెండింగ్ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నావంద్గి రైల్వే స్టేషన్‌లో హుబ్లీ ఎక్స్‌ప్రెస్ రైలును నిలపడానికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సానుకూల ప్రతిపాదనను పంపినట్లు వెల్లడించారు. ఈ ప్రతిపాదనకు అనుగుణంగా రైల్వే బోర్డు ద్వారా తక్షణ చర్యలు తీసుకుని హుబ్లీ ఎక్స్‌ప్రెస్‌కు నావంద్గిలో స్టాప్ మంజూరు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ పట్టణంలోని జిల్లా కోర్టు సమీపంలో , రామయ్యగూడ ప్రాంతాల్లో ఉన్న రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద డిపిఆర్‌లు పూర్తయిన నేపథ్యంలో, ఆర్‌ఓబి తో పాటు ఆర్‌యూబి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా కొండకల్, ముబారక్‌పూర్, మర్పల్లి, పాత శంకర్‌పల్లి, మొరంగుపల్లి, గేట్ వనంపల్లి, గొల్లగూడ, నావంద్గి, సిద్ధాంతి, శాతం రాయి, ఫతేపూర్ (ఎల్‌హెచ్‌ఎస్) ప్రాంతాల్లో అవసరమైన రైల్వే వంతెనల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై రైల్వే శాఖ సహాయ మంత్రి వి. సోమన్న సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. నియోజకవర్గ ప్రజల ప్రయాణ సౌకర్యాల మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం స్పందించడంతో స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## అఖిలభారత సమ్మెలో భాగంగా కార్తికేయ కంపెనీ కార్మికుల నిరసన



**మొరంగపల్లి ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) :** మొరంగపల్లి గ్రామ సమీపంలో ఉన్న కార్తికేయ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో తమ డిమాండ్ల కొరకు బిఆర్‌టియు రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు జి. రాంబాబు పిలుపుమేరకు అఖిలభారత సమ్మెలో భాగంగా గురువారం కార్తికేయ కంపెనీ ఎదుట సమ్మెకు మద్దతుగా కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎల్ రవి. మాట్లాడుతూ దేశంలో అమలవుతున్న మతోన్మాద విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల ఐక్యతకు భంగం కలిగించే విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలన్నారు కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు 2025 రద్దుచేసి ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై కనీస వేతనాలు పెంచాలన్నారు. మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఏ రాములు, బి నర్సింలు, కార్యదర్శి ఎన్. శ్రీనివాస్, ట్రెజరర్ ఓ. శ్రీనివాస్, లక్ష్మణ్, విక్రం రెడ్డి, దేవరాజ్, కృష్ణ ప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- కట్టుదిట్టమైన భద్రత మధ్య కౌంటింగ్ కేంద్రం
- వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్



**పరిగి,ఫిబ్రవరి 12(ప్రజాదర్బార్) :** మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, శాంతియుతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల అధికారి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం పరిగి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.కౌంటింగ్ కేంద్ర పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అనుమతి ఉన్న సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకే ప్రవేశం ఉంటుందని తెలిపారు. 12 వార్డులకు, ఆరు టేబుల్స్, ఒక సూపరింటెండెట్, ఇద్దరు అసిస్టెంట్లు ఒక టేబుల్ కు ముగ్గురు చొప్పున ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుచేయాలని,ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ అనుమతించరాదని అధికారులకు ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమై, నిర్ణీత దశలవారీగా కొనసాగుతుందని తెలిపారు. తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ బ్యాకప్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, అభ్యర్థులు వారి ప్రతినిధులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కౌంటింగ్ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ ద్వారా, మీడియా ద్వారా తెలియజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య,ఎస్ఐ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి



**బంట్వారం, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని యూనియన్ బ్యాంక్ సిబ్బంది సూచించారు, మండల కేంద్రంలోని గురు వారం నాడు డ్వాక్రా సంఘాల సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సంద ర్భంగా బ్యాంకు సిబ్బంది మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదా రులు ప్రతి ఒక్కరు ఈ కేవైసీని తప్పనిసరిగా చేయించుకో వాలన్నారు, బ్యాంకు ఖాతాదారులు అపరిచితులతో ఆన్ లైన్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కృష్ణ, ఆర్డిఓ బిరేష్, ఆఫీసర్ సుభాష్, వీరేశం, వాశిరెడ్డి, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



**తలకొండపల్లి ఫిబ్రవరి12 (ప్రజాజ్యోతి) :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి ఈజీఎస్ నిధుల నుండి మహిళా సమాఖ్య భవనం మంజూరైంది.ఇట్టి భవనానికి గురువారం గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ సప్పిడి అంజనేయులు,సిసి వసంత నాయకులతో కలిసి ఈజీఎస్ నుండి రూ.10 లక్షలతో మంజూరు చేయబడిన మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన చేసి ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ..మహిళా సంఘాల అభివృద్ధి ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ నూతన భవనం మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యకలాపాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్‌లు మోహన్ రెడ్డి,మణెమ్మ యాదయ్య, మాజీ ఎంపిటీసి కటికెల యాదయ్య,వార్డు సభ్యులు కాకి రామచంద్రయ్య,కటికెల మధు సుధన్,సప్పడి సునితా,దొరబాయి లాలమ్మ,తిక్కల జంగయ్య,మిద్దెల భార్గవి,సెక్రటరీ రమేష్ నాయక్,మాజీ వార్డు సభ్యులు అంజనేయులు,విఓఎ మద్ది కృష్ణ రెడ్డి,నాయకులు చిన్న హరి మోహన్ రెడ్డి, అంజిరెడ్డి,రాం రెడ్డి,షరోఫ్దీన్ తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్ జి.సృజనను కలిసిన ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి) :** నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి.సృజన బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా మాదాపూర్‌లోని న్యాక్ బిల్డింగ్ సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,దొడ్ల వెంకటేష్ గౌడ్,ఉప్పలపాటి శ్రీకాంత్, సినియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,భాస్కర్, కృష్ణ రెడ్డితో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి.సృజన బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన ప్రత్యేక దృష్టి సారించిన్నట్లు పీఏసీ చైర్మన్ గాంధీతెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్‌తో చర్చించడం జరిగింది, పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, చెరువుల సుందరికరణ, పార్క్ ల అభివృద్ధి పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని పిఏసి చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. దీని పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐఏఎస్ సానుకూలంగా స్పందించడం జరిగినది.



## సొల్లు అజయ్ వర్మను పరామర్శించిన కేంద్రమంత్రి బండి.

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12( ప్రజాజ్యోతి) మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కరీంనగర్ జిల్లా పరిషత్ వద్ద పోలీసులు జరిపిన లాఠీఛార్జిలో తీవ్రంగా గాయపడి న బిజెపి నేత, సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ ను కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నేతలు 58 డివిజన్ లో దొంగ ఓట్లు వేయిస్తు



న్నారనే సమాచారం మేరకు కరీంనగర్ జిల్లా పరిషత్ పోలింగ్ కేంద్రానికి బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లిన నేపథ్యంలో పోలీసులు జరిపిన విచక్షణ రహిత లాఠీ చార్జిలో బిజెపి రాష్ట్ర నాయకులు, గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ మోచేయి, కాలు కు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలై కరీంనగర్లోని కార్తికేయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అజయ్ వర్మను కేంద్ర మంత్రి బండి సంజయ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ వైద్యులతో మాట్లాడి అజయ్ వర్మ కు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## కోరుట్ల 31వ వార్డులో మార్పు తథ్యం..!

### బీఆర్ఎస్ అభ్యర్థి ఎలుగూరి శ్వేత కిరణ్ ధీమా

కోరుట్ల,ఫిబ్రవరి 12 ప్రజాజ్యోతి కోరుట్ల పట్టణంలోని 31వ వార్డులో ఈసారి మార్పు తప్పదని, ప్రజల తీర్పు బీఆర్ఎస్ వైపే ఉందని పార్టీ అభ్యర్థి ఎలుగూరి శ్వేత కిరణ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ అనంతరం ఆయన మాట్లాడుతూ, 31వ వార్డులో ప్రజలు చూపిన స్పందన చారిత్రాత్మకమని పేర్కొన్నారు.పోలింగ్ రోజున అన్ని వర్గాల ప్రజల నుంచి లభించిన అపూర్వ మద్దతు తమ విజయానికి నిదర్శనమని తెలిపారు. యువత, మహిళలు, కార్మికులు, పేదలు, మధ్యతరగతి



ప్రజలు ఒక్కటై బీఆర్ఎస్‌కు ఓటు వేశారని అన్నారు. ఈసారి 31వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఇన్నాళ్లుగా నిర్లక్ష్యానికి గురైన వార్డు అభివృద్ధి అంశాలపై ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని శ్వేత కిరణ్ అన్నారు. ప్రజలకు చేసిన అన్యాయానికి, తీరని సమస్యలకు ఈ ఎన్నికలే గుణపాఠమని వ్యాఖ్యానించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ప్రతి సమస్యపై పోరాడతానని హామీ ఇచ్చారు.వార్డు అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రజలతో నిరంతరం మమేకమై, అందరికీ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా నిలుస్తానని స్పష్టం చేశారు.ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి 31వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ సంకల్పమని పేర్కొంటూ, ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు బీఆర్ఎస్‌కే అనుకూలంగా ఉందని మరోసారి ధీమా వ్యక్తం చేశారు.

## లొంకరామేశ్వరస్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ

కథలాపూర్, ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని పోతారం గ్రామంలో ప్రసిద్ధ లొంకరామేశ్వర స్వామి వార్షిక జాతరకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఆలయ ప్రాంగణంలో గ్రామ సర్పంచ్ ధర్మపురి స్వప్న జలంధర్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లొంకరామేశ్వరస్వామి



జాతర గ్రామ ప్రజల ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందుతారని చెప్పారు. ఈసారి జాతరను మరింత వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులి హరిప్రసాద్, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాయూరియా కొరత: రైతుల ఆందోళనతో జాతీయ రహదారి దిగ్బంధం

శంకరపట్నం : ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ జాతీయ రహదారిపై యూరియా కొరతతో విసిగిపోయిన రైతులు గురువారం రోజున తాడికల్ జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. ఎరువుల కోసం పడుతున్న ఇబ్బందులను నిరసిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఈ నిరసనలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు రైతులకు మద్దతుగా పాల్గొన్నారు పాత పద్ధతిలోనే యూరియా పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు



# మెజారిటీ స్థానాలు బీజేపీకే

### దేశమంతా కరీంనగర్ వైపు చూస్తోంది కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 12( ప్రజాజ్యోతి) కరీంనగర్ కార్పోషన్ ఫలితాల్లో మెజారిటీ స్థానాలు బీజేపీ కైవసం చేసుకోబోతుందని కేంద్ర





హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు.గురువారం కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లతో బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ యావత్ దేశమంతా కరీంనగర్ ఫలితాలవైపు చూస్తోందన్నారు. బీజేపీకి అనుకూల ఫలితాలు రాబోతున్నాయని, కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని చరిత్ర సృష్టించబోతున్నామని చెప్పారు. కరీంనగర్ లో బీజేపీకి మెజారిటీ స్థానాలు రాబోతుండటంతో అధికార కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైంది. ప్రలోభాలకు గురిచేసి బీజేపీ కార్పొరేటర్లను గుంజాలని చూస్తోంది. అప్పుడే కాంగ్రెస్ నేతలు ఫోన్లు చేస్తూ ప్రలోభాల స్కెచ్ కు తెరదీశారు. జాగ్రత్తగా ఉండండి.''అని సూచించారు. పార్టీని మోసం చేస్తే కన్నతల్లిని మోసం చేసినట్లేనని చెప్పిన బండి సంజయ్ ''అధికార పార్టీ ఆశలకు లోబడి ఎవరైనా కాంగ్రెస్ లోకి వెళితే తీవ్రమైన పరిణామాలుంటాయి. కార్యకర్తల ఆవేశాన్ని తట్టుకోవడం అసాధ్యం''అని హెచ్చరించారు.ఫలితాల సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద అభ్యర్థుల తరపున ఏజెంట్లు ఏం చేయాలనే అంశంపై మాజీ మేయర్ సునీల్ రావు వివరించారు. కౌంటింగ్ ఏజెంట్ల దృష్టి అంతా బ్యాలెట్ పేపర్ మీదే ఉండాలని చెప్పారు. చర్చల పేరుతో, గొడవల పేరుతో దృష్టి మళ్లించేందుకు ప్రత్యర్థులు ప్లాన్ చేసే అవకాశముందని, వాటికి తావివ్వకుండా బ్యాలెట్ పైనే దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రంలో ఎవ్వరితోనూ గొడవ పడొద్దని, ఏదైనా అభ్యంతరం ఉంటే రాతపూర్వకంగా రాసి ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్క సీటు పార్టీకి అత్యంత ముఖ్యమనే విషయాన్ని గుర్తుంచుకుని ప్రతి క్షణం జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అనంతరం కార్పొరేటర్ అభ్యర్థులంతా బండి సంజయ్ కు ధన్యవాదాలు తెలిపారు ''ఈ ఎన్నికల్లో మాకు టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా మా గెలుపు కోసం మీరు పడ్డ కష్టాన్ని మరువలేం. ఈ ఎన్నికల్లో మీ కష్టం.. మీరందించిన సాయం... మీరందించిన సహకారం ఎనలేనిది.'' అని బండి సంజయ్ కు ధన్యవాదాలు చెప్పారు. ఎన్నికల్లో గెలిస్తే కరీంనగర్ నుండి కొండగట్టుకు పాదయాత్రగా వెళ్లి హనుమాన్ ను దర్శించుకుంటే బాగుంటుందని సూచన రాగా సమావేశానికి హాజరైన కార్పొరేటర్ అభ్యర్థులంతా అందరం కలిసే పాదయాత్రగా వెళ్లి హనుమాన్ ను దర్శించుకుందామని చేతులెత్తి సమ్మతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, పార్టీ సీనియర్ నేతలు వాసాల రమేశ్, సాయిని మల్లేశం, గుజ్జ శ్రీను తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా అంబటి మల్లన్న స్వామి పట్నాలు, జాతర మహోత్సవం,

### మల్లన్నను వేడుకున్న,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ బాలసాని శారద, మల్లేశం,

ఎండపల్లి,ఫిబ్రవరి 12, ప్రజా జ్యోతి అంగరంగ వైభవంగా అంబటి మల్లన్న స్వామి జాతర మహోత్సవం జరిగింది,సల్లంగా చూడు స్వామి అంటూ భక్తుల శరణు ఘోషలతో ఆలయ పరిసర ప్రదేశాలు ప్రతిధ్వనించాయి.ఎండపల్లి సంతోషాలతో వర్ధిల్లాలని అంబటి మల్లనను వేడుకున్నారు,జాతర ఉత్సవాల్లో భాగంగా ఉత్సవాలు భక్తులతో పోటెత్తింది.ఈ అంబటి మల్లన్నను వేడుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం, మండల ప్రాంతం మల్లన్న పట్నాలు వేయించి మొక్కులు చెల్లించుకున్నారు,కాగా భక్తులకు యాదవ సంఘం సభ్యులు ఏర్పాట్లు చేశారు,గ్రామ సర్పంచ్ బాలసాని శారద మల్లేశం అంబటి మల్లన్న పట్నాలకు, జాతర మహోత్సవానికి తరలివచ్చిన భక్తులకు అన్న





మండలం మారేడుపల్లిలో గురువారం రోజున అంబటి మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి హాజరై ప్రజలందరూ సుభిక్షంగా సుఖ ఉండే కాకుండా మూడు జిల్లాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన అశేష భక్తజనంతో జాతర పరిసర ప్రదేశాలు కిక్కిరిసిపోయాయి. ఆ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు , ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు, భక్తులు, పాల్గొన్నారు,

## ముస్తాబాద్‌లో దేశవ్యాప్త సమ్మెకు ఘన స్పందన – కార్మికుల భారీ ర్యాలీ

ముస్తాబాద్, జనవరి 12 ( ప్రజా జ్యోతి): ముస్తాబాద్ మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా పిలుపునిచ్చిన సమ్మెకు విశేష స్పందన లభించింది. వివిధ రంగాలకు చెందిన కార్మికులు, కర్షక సోదరులు పెద్ద ఎత్తున సమీకరై ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులు, పారిశుద్ధ కార్మికులు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీలు తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. సంఘటితంగా సిఐటియు, ఐఐటియు, ఏఐటియు ఆధ్వర్యంలో జేఏసీగా ఏర్పడి కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ర్యాలీ చేపట్టారు. కార్మిక సంక్షేమానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కార్మికులకు నష్టం కలిగిస్తున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల కోసం 1996లో తీసుకొచ్చిన చట్టాన్ని సహా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్లుగా మార్చడాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో 125 రోజుల పనిని హామీ ఇవ్వాలని, కేంద్ర–రాష్ట్ర భాగస్వామ్యంలో నిధుల పంపిణీ కార్మికులకు భారంగా మారకూడదని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్లు, కనీస వేతనాల




సమస్యలు, ఆశా వర్కర్లు మరియు పారిశుద్ధ కార్మికుల వేతనాల పెంపు వంటి అంశాలపై కూడా గట్టిగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, పారిశుద్ధ కార్మికుల మండల అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్, ఆశా వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు మంజుల తదితర నాయకులు పాల్గొన్నారు. దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసిన ప్రతి కార్మికునికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## చొప్పదండిలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ

చొప్పదండి ,ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి): దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె సందర్భంగా చొప్పదండి లో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహం నుండి





అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ అనంతరం సభ ఏర్పాటు చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 12 సంవత్సరాల కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించిందని విమర్శించారు. దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చిందని ఆరోపించారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19, 21, 21, 24, 29 కి విరుద్ధమైందని, కోడ్ లు అమలు జరుగుతే కార్మిక, ఉద్యోగ సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. కార్మికుల సమిష్టి బేరసారాలు, శక్తి నిర్వీర్యం చేయబడుతుందని, ఉద్యోగ ఉపాధి భద్రత కోల్పోతారని, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం అవుతుందని చెప్పారు.పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, పనిభారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని గురువారం సమ్మె నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికైనా బీజేపీ అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోకపోతే రానున్న రోజులలో సిఐటియు ఇతర కార్మిక సంఘాలను కూడగట్టుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం, కార్యదర్శి కృష్ణహరి ,సిఐటియు మండల కన్వీనర్ గంగిపల్లి కుమార్, ఎం .శ్రీనివాసు ,శేఖర్, రైస్ మిల్ ఆపరేటర్ యూనియన్ నాయకులు చంద్ర రెడ్డి, రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ హమాలీ సంఘం నాయకులు మారం సత్తయ్య ,గుంటి అంజయ్య, మల్లేశం, మున్సిపల్ యూనియన్ వద్దూరు అంజయ్య, కొత్తూరు లక్ష్మి, నాయకులు నరసింగం, మల్లేశం, శేఖర్, శ్రీనివాస్, ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవానికే పరిమితమా..?

### నాచుపల్లిలో నిరుపయోగంగా గ్రంథాలయం...మూడేళ్లుగా తాళం లక్షల ప్రజాధనం వృథా...అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం వినియోగంలోకి తేవాలని డిమాండ్

కొడిమ్యాల,ఫిబ్రవరి 12,(ప్రజాజ్యోతి): గ్రామ ప్రజలకు జ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మించిన గ్రంథాలయం మూడేళ్లుగా తాళం వేసి నిరుపయోగంగా మారింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో లక్షల రూపాయల ప్రజాధనంతో గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తిచేసి గతంలో అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభం చేసినప్పటికీ, ఇప్పటివరకు ప్రజల వినియోగంలోకి తీసుకురాలేదు. పుస్తకాల సరఫరా, సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పనలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో గ్రంథాలయం మూతపడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు, నిరుద్యోగ








యువత, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఈ గ్రంథాలయంపై ఆశలు పెట్టుకున్నా అవి నెరవేరక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజల కోసం నిర్మించిన గ్రంథాలయం ఇలా ఉపయోగం లేకుండా ఉండటం దురదృష్టకరమని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన ఏర్పాట్లు చేసి గ్రంథాలయాన్ని ప్రజల వినియోగంలోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

భవనం ఉంది...ఉపయోగం లేదు

“పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు గ్రంథాలయం ఎంతో అవసరం. కానీ ఇక్కడ భవనం తప్ప ఉపయోగం లేదు. అధికారులు స్పందించకపోతే మా భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుంది.”

–కొత్తూరి శ్రీకాంత్....నాచుపల్లి గ్రామస్తుడు

## సర్పంచ్ గోదారి రాజేంద్ర ప్రసాద్ గారి ఆధ్వర్యంలో



శంకరపట్నం : ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో బుధవారం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం ఫైనాన్షియల్ లీటరసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. బ్యాంకింగ్ సేవలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకు కస్టమర్లు సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనవసరమైన లింకులను క్లిక్ చేయకూడదని, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నాగంపేట సర్పంచ్ ను సన్మానించిన

### కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటరీ కో కన్వీనర్ కొందూరి గాంధీరావు

గంభీరావుపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) గంభీరావుపేట మండలం నాగం పేట గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన మద్దుల రాజిరెడ్డి నీ కరీంనగర్ కాంగ్రెస్



పార్లమెంటరీ కో కన్వీనర్ కొందూరు గాంధీ గురువారం రోజున మద్దుల రాజిరెడ్డి తోపాటు ఉప సర్పంచ్ నవీన్ కుమార్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇది కార్యక్రమంలో వార్డు సభ్యులతో పాటు మాజీ ఎంపీపీ అంజిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్ లు పంపిణీ

గంభీరావుపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో గురువారం రోజున ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ పంపిణీ నీ గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన బిజెపి నాయకులతో కలిసి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండలను పంపించేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజబోయిన అర్చన మాట్లాడుతూ, కట్టెల



పొయ్యిలతో కళ్ళలో నుండి నీరు కారడంతో అనేక అనారోగ్యం సమస్యలు వచ్చేవి దీనిని దృష్టిలో పెట్టుకొని ఆడ తల్లులపై దయవుంచి ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నటువంటి నరేంద్ర మోడీ గారికి మా గ్రామ మహిళల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు బిజెపి బూత్ అధ్యక్షులు ఎల్లం, రాజు దేవా గౌడ్ చాత్ర బోయినరాజు, రాజేష్ చారి రాకేష్ రాజేష్ శ్రీనివాస్ తోపాటు తదితరులుపాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన

- లేబర్ కోడ్‌ల రద్దు, విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్



**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 12,ప్రజా జ్యోతి:** కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన దేశవ్యాప్త బంద్‌లో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బంద్ విజయవంతంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పతల ఏడుకొండలు, మండల నాయకులు వెంకటరత్నం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పతల ఏడుకొండలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అండగా నిలుస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం దురదృష్టకరమని అన్నారు. కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ--2025 చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, ప్రీ--పెయిడ్ స్మార్ట్ మీటర్లను అమలు చేయకూడదని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణను వెంటనే నిలిపివేయాలని కోరారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్‌ను 45 రోజుల లోపల పూర్తి చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించి కొత్త పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో మండల ప్రధాన కేంద్రం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన చేపట్టి బంద్‌ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భారతి, శ్రీదేవి, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్
- కౌంటింగ్ ఏర్పాట్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** నిబంధనల ప్రకారం మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పై గురువారం సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 5 మున్సిపాలిటీల ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మెష్ ఏర్పాట్లతో, కౌంటింగ్ విధుల అధికారులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేక ఎంట్రెన్స్, ఎగ్జిట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పటిష్ట పోలీస్ బందోబస్తుతో, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నట్లు, ప్రతి కౌంటింగ్ కేంద్రంలో రూట్ మ్యాప్ బోర్డులు ఏర్పాట్లు చేసినట్లు అన్నారు. కౌంటింగ్ హాల్స్ లో కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, వీరందరికి సంబంధిత పాసులు జారీ చేసినట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ తో కౌంటింగ్ ప్రారంభ మవుతుందని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటించాలని అన్నారు. కౌంటింగ్ తర్వాత రిజెక్ట్ ఐనా బ్యాలెట్ పత్రాలతో సహా మొత్తం ఎన్నికల సామాగ్రి సీజ్ చేసి స్ట్రాంగ్ రూమ్ కు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ఏదులా పురం లోని 31 వార్డులు, మధిరలోని 22 వార్డులకు, సత్తుపల్లి లోని 23 వార్డులకు, వైరా, కల్లూరు లోని 20 వార్డులకు రెండు రౌండ్ లలో కౌంటింగ్ పూర్తయ్యేలా టేబుల్స్ వేసి కౌంటింగ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికల కౌంటింగ్ సంబంధించి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్స్ తరలించే ప్రక్రియ గురించి ముందుగానే రాజకీయ పార్టీలకు సమాచారం అందించి, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ విధుల అధికారులు విధుల్లో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావివ్వవద్దని, అప్రమత్తంగా ఉంటూ, తమ విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. మునిసిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉంటూ, ప్రక్రియను పర్యవేక్షణ చేయాలని, అధికారులు, కౌంటింగ్ సిబ్బందిని గైడ్ చేస్తూ, ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లుదా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరితోనే తెలంగాణ రాలేదు

- ఉద్యమకారుల సంక్షేమం కోసం టీజేఎస్ కట్టుబడి ఉంది
- ఎరువుల సమస్య ను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి
- టీజేఎస్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరామ్







**నేలకొండపల్లి, ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్కరితోనో రాలేదని...అమరువీరుల త్యాగాల వలన సాధించుకున్నామని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు ప్రో. యం. కోదండరామ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం పాలేరు డివిజన్ స్థాయి సదస్సు జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది అమరులైయ్యారని ఆయన తెలిపారు. ఏ ఒక్కరి వలన తెలంగాణ వచ్చిందంటే అది పోరపాటని అన్నారు. అటువంటి ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని -కోరారు. ప్రభుత్వం ఉద్యమకారుల పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఉద్యమకారులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం టీజేఎస్ కట్టుబడి ఉందని అన్నారు. భక్తరామదాసు రాముడి కోసం ఆనాడు తెగించాడని అన్నారు. రామదాసు వారసత్వంతో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు పోరాడినట్లు తెలిపారు. రామదాసు సాంప్రదాయం తోనే తెలంగాణ ప్రజలు నిలదీసి స్వరాష్ట్రం ను సాధించుకున్నట్లు తెలిపారు. అమరువీరులంతా చనిపోయే ముందు కుటుంబాలను గుర్తు చేసుకోలేదని... తెలంగాణ కోసం కొట్లాడి సాధించాలని కన్నీటి తో చెప్పిన మాటలు ఇప్పటికి కన్నీరు తెప్పిస్తున్నాయని అన్నారు. శరీరం కాలుతున్న జై తెలంగాణ నినాదాలు చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల వలన కోట్లాడి సాధించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పై పోరాడినందుకు అనేక కేసులు మా పై పెట్టారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్ట్ లు డిజైన్ లు చేశారని అన్నారు. రాష్ట్రం అంతా ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఎరువుల. సమస్యను పరిష్కరించాలని కోరారు. మంత్రులను కలిసి సమస్యను వివరిస్తానని అన్నారు. ఈజీఎస్ పథకం ను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో సుబ్లేడు, వెంకటాయపాలెం మండలాలు చేయాలని ప్రభుత్వం ను కోరామని తెలిపారు.

**చారిత్రక ప్రదేశంలో నడిచినట్లుగా ఉంది**

స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరంలో నడుస్తుంటే చారిత్రక . ప్రదేశంలో నడిచినట్లు గా ఉ ందని కోదండరామ్ అన్నారు. స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామదాసు కాంస్య విగ్రహం కు నివాళులు అర్పించారు. స్థానిక పూజారి సౌమిత్రి రమేష్ ను రామదాసు చరిత్ర ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....చారిత్రిక ప్రదేశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. చెప్పలేనంత అనుభూతి కలుగుతుందన్నారు. ఈ ప్రదేశంలో బౌద్ధక్షేత్రం, రామదాసు మందిరం, శాసనాలు ఇతరత్రా ఉ న్నందున్న మ్యూజియం ను ఏర్పాటు చేయాలని కోరారు. అంతే కాకుండా ఇంకా అభివృద్ధి చేయాలని సంబంధిత మంత్రులను కలవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు, పల్లె వినయ్కుమార్, కె.రవి, మాదాసు శ్రీనివాసరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు, తీగ రాములు, రవీందరానాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లు

- ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు
- 15న మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 10 గంటల నుంచి స్వామివారి కళ్యాణం
- 108 శివలింగాలతో కూడిన శివలింగాకార ఆలయం ప్రత్యేక ఆకర్షణ













**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 12,ప్రజా జ్యోతి;** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈ నెల ఫిబ్రవరి 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మహాశివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ (ఆదివారం) మహాశివరాత్రి సందర్భంగా రాత్రి 10:00 గంటల నుంచి స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**ఆలయ ప్రత్యేకతలు:**

ఈ ఆలయ ప్రత్యేకత ఏమిటంటే, పెద్ద శివలింగ ఆకారంలో గర్భగుడి మొత్తం 108 శివలింగాలతో కూడిన అరుదైన నిర్మాణ శైలిలో ఈ ఆలయాన్ని సంప్రదాయబద్ధంగా నిర్మించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తంలో ఇలాంటి నిర్మాణంతో ఉన్న ఏకైక శివాలయంగా ఇది ప్రత్యేక గుర్తింపు పొందింది. ఆలయ ప్రాంగణంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ భ్రమరాంబ అమ్మవారి దేవాలయాలతో పాటు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శ్రీ కాలభైరవ స్వామి, నవగ్రహ మండపాలు, యాగశాల, స్వామివారి పుష్కరిణి, స్వామివారి కల్యాణ మండపం సంప్రదాయ శిల్పకళతో తీర్చిదిద్దబడ్డాయి. విశాలమైన ఆలయ ప్రాంగణంలో కైలాస శివ--పార్వతుల విగ్రహాలు, శ్రీ దక్షిణామూర్తి, భక్త కన్నప్ప, భక్త మార్కండేయ, శ్రీ ఆంజనేయ స్వామి, మహానంది విగ్రహాలు ప్రతిష్ఠించడంతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ ప్రత్యేక నిర్మాణాలు భక్తులకు మానసిక ప్రశాంతతను కలిగిస్తూ దర్శనార్థం వచ్చే భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. ఈ ఆలయంలో ప్రతి సోమవారం స్వామివారికి విశేషంగా రుద్రాభిషేకాలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు నాగ హారతి సమర్పిస్తారు. అదే రోజున భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతూ, ప్రతి సోమవారం వందల సంఖ్యలో భక్తులు అన్నదానంలో పాల్గొంటున్నారు. కార్తీక మాసం మొత్తం ఆలయం అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంతో భక్తులతో కిటకిటలాడుతుంది. ఇటీవల భక్తుల విరాళాలు, సహకారంతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టి గర్భగుడి, మండపాలు, ఆలయ ప్రాంగణ అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల వసతి సౌకర్యార్థం అన్నపురెడ్డిపల్లి గ్రామవాసుల సహకారంతో పాటు భక్తి సేవకు తత్పరులైన హరిహరా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తుల సహాయ సహకారాలతో హరిహర సదనం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా సత్తుపల్లి, కొత్తగూడెం మరియు తిరువూరు నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ మేనేజర్లు తెలిపారు. భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ మహోత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో మహాశివరాత్రి పోస్టర్‌ను ఆవిష్కరించి, మండలంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్దలకు ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఆలయ ఈవో పాకుల వెంకటరమణ, ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, పాలకమండల సభ్యులు గుజ్జ పూర్ణచంద్రరావు, రుంజ బుచ్చమ్మ, మాయ కృష్ణయ్య, కేసరి కృష్ణయ్య, బోయినపల్లి వెంకటేశ్వరరావు, నల్లవల్లి వెంకటేశ్వర్లు చురుకుగా పాల్గొంటున్నారు. ఆలయంలో జరిగే అన్ని ఏర్పాట్లకు నీటి సదుపాయం, ఇతర మౌలిక వసతుల విషయంలో స్థానికులు సహకరిస్తుండగా, పోలీసు సిబ్బంది సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని విజయవంతం చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# కెవైసీ అప్‌డేట్‌తో సురక్షిత బ్యాంకింగ్ సాధ్యం

- ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో ప్రజలకు అవగాహన





**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 12,ప్రజాజ్యోతి:** "కెవైసీ -- సురక్షిత బ్యాంకింగ్ వైపు మీ మొదటి అడుగు" అనే ఇతివృత్తంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండలం పెద్దిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వి. రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన కెవైసీని తప్పనిసరిగా అప్‌డేట్‌గా ఉంచుకోవాలని సూచించారు. ఆధార్, పాన్, బ్యాంక్ ఖాతాల్లో పేరు, చిరునామా, పుట్టిన తేదీ ఒకేలా ఉండేలా చూసుకోవాలని, ఆధార్‌కు మొబైల్ నెంబర్ అనుసంధానం చేసుకోవడం వల్ల బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. ఒకే బ్యాంక్‌లో కెవైసీ అప్‌డేట్ చేస్తే మిగిలిన అన్ని బ్యాంకుల ఖాతాలకు కూడా వర్తించే విధంగా సీకేవైసీ వ్యవస్థ అందుబాటులో ఉందని వివరించారు. ఈ విధానంలో 14 అంకెల సీకేవైసీ నంబర్ జారీ అవుతుందని, 7799022129 నంబర్‌కు ఖాతాదారు రిజిస్టర్డ్ మొబైల్ నుంచి మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా సీకేవైసీ నంబర్‌ను సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. కెవైసీ పేరుతో ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ లింకుల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్, నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌లను ఎవరికీ తెలియజేయకూడదని, తెలియని లింకులను నొక్కవద్దని హెచ్చరించారు. ఇతరులు ఖాతాను ఉపయోగించే అవకాశం ఇవ్వడం ద్వారా మనీ మ్యూల్‌గా మారి చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజనలు అతి తక్కువ ప్రీమియంతో అందుబాటులో ఉన్న అవసరమైన పథకాలని వివరించారు. గ్రామ సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆర్థికంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్ బాబు, కార్యదర్శి నరేష్, సిఎఫ్ఎల్ దమ్మపేట కౌన్సిలర్ ప్రమీల, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన లేబర్ కోడ్ విధానానికి వ్యతిరేకంగా కార్మిక సంఘాల రిలేనిరాహారదీక్ష



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన లేబర్ కోడ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ గురువారం ఐటీసీ పీఎస్పీడీకి చెందిన కార్మిక సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఐటీసీ గేటు వద్ద నిర్వహించిన ఈ దీక్షా శిబిరాన్ని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరమాచినేని రత్నాకర్, సీఐటీయూ జిల్లా నాయకులు ఏజే రమేష్ ప్రారంభించారు. కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ నూతన లేబర్ కోడ్ విధానంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద కార్మిక నాయకులకు బీఆర్ఎస్ పాటు ఇతర పార్టీల నాయకులు మద్దతు పలికారు. దీక్ష చేపట్టిన వారిలో గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, సెక్రటరీ ముక్కు జీవన్ రెడ్డి, ఐఎన్టీయూసీ నాయకులు యారం పిచ్చిరెడ్డి, గోనె రామారావు, బీఆర్టీయూ నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి, అజీమ్, టీఈయూ నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు వీరన్న, సోమిరెడ్డి, నరేంద్ర, సతీష్, లక్ష్మిలు పాల్గొనగా దీక్షా శిబిరానికి సీనియర్ కార్మిక నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, గోనె దారుగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, కొనకంచి శ్రీను,పాటి అశోక్, భూక్యా కృష్ణ, సతీష్, దాసు, శ్రీకాంత్, శంకర్, భద్రు, కుమార్, బెజ్జంకి కనకాచారి, పూర్ణ, పంగి సురేష్ పాటు ఇతర పార్టీల నాయకులు సర్పంచ్ కిషోర్ నాయక్, కొండమ్మ తదితరులు మద్దతు పలికారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టకు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ఐటీసీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలకు నిరసనగా

# బంద్

మొదటిపేజీ తరువాయి..

ప్రయాణికులను దించేస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొన్ని చోట్ల కాలి నడకనతో తమ గమ్యస్థానాలకు చేరుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు తమ సమ్మెకు సహకరించాలని డ్రైవర్లు ప్రజలను




వేడుకుంటున్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య చర్యతో పనులు నిలిచిపోయాయి. కాగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న భారత్ బంద్‌కు కేంద్ర కార్మిక, రైతు సంఘాల ఐక్య వేదిక పిలుపునిచ్చింది. సమ్మె కారణంగా బ్యాంకింగ్, బీమా, రవాణా రంగాలకు అంతరాయం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, జాతి వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్త సమ్మెను నిర్వహిస్తున్నట్లు జనవరి 9న కొన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ప్రకటించిన విషయం తెలిసిందే. సమ్మెలోభాగంగా సింగరేణి రామగుండం ఏరియాలోని ఆర్జీ-3, అర్జీ-2, ఏపీఏ ప్రాంతాల్లో పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. కార్మికుల ఐక్య సమ్మెతో పనులు నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కార్మిక వర్గం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో కార్మికులు స్వచ్ఛందంగా విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు.గోదావరిఖని 2వ బొగ్గు గని ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు నిరసన చేపట్టారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికుల హక్కులను హరించి వేస్తుందని నాయకులు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని లేదంటే భవిష్యత్తులో కార్మికులకు మనుగడ ఉండదన్నారు. అలాగే గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి బ్లాక్ లను సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఎన్ని కార్పొరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

మొదటిపేజీ తరువాయి..

గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు.



శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు. నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

## రాబోయే పదిన్నరేళ్ల పాటు

# నేనే సీఎం

మొదటిపేజీ తరువాయి..

వచ్చిందని, హైదరాబాద్ నగరాన్ని బుల్లెట్ ట్రైన్ హబ్‌గా మారుస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్రమంత్రికి ఇచ్చామన్నారు. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టునకు సమీపంలో 500-700 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు వచ్చింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్రమంత్రికి ఇచ్చాము. ఫ్యూచర్‌సిటీ, ఎయిర్‌పోర్టు సమీపంలో 500-700 ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. తన తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని, తనకు రాష్ట్రంలో ఎవరూ పోటీ లేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా, ప్రతిపక్షాల్లో కూడా తనకు పోటీ ఇచ్చే నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. బీఆర్ఎస్ నేతల విమర్శలపై స్పందిస్తూ, తనను విమర్శించిన వారికే తాను సమాధానం ఇస్తున్నానని, ఎవరిపైనా వ్యక్తిగత కక్ష సాధించడం లేదని అన్నారు. "కేసీఆర్‌ను జైల్లో పెట్టాలనుకుంటే ఎప్పుడో





పెట్టేవాడిని. కానీ, ఆయన ఫామ్‌హౌస్‌కే పరిమితమై స్వీయ శిక్ష విధించుకున్నారు. అలాంటి వ్యక్తిని జైల్లో వేయాల్సిన అవసరం నాకు లేదు" అని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీ కేసులో మనీ లాండరింగ్ ఆరోపణలు ఉన్నప్పటికీ కేటీఆర్‌ను ఈడీ ఎందుకు విచారించడం లేదని ఆయన ప్రశ్నించారు.సింగరేణి బొగ్గు గనుల కేటాయింపు వివాదంపై రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పూర్తి వివరాలతో చర్చిస్తామని సీఎం తెలిపారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా కిషన్ రెడ్డి ఈ వ్యవహారంలో వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అన్నారు.

ఎకరాలు ఇవ్వాలనుకుంటున్నామని వెల్లడించారు. అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టితీరుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నందమూరి తారకరామారావుకు భారతరత్న ఇవ్వాలని ప్రతిపాదిస్తానని తెలిపారు. 2018లో తెచ్చిన నిబంధనల ప్రకారమే సింగరేణిలో టెండర్లు జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి టెండర్లపై ప్రతి డాక్యుమెంట్‌ను అసెంబ్లీలో పెడతానన్నారు. ఆరోపణలు తప్పని తేలితే కిషన్‌రెడ్డి క్షమాపణలు చెబుతారా అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సింగరేణి సంస్థ అప్పులు తమ హయాంలో పెరగలేదన్నారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే ఎక్కువగా ఉన్నాయని వివరించారు. సింగరేణి విషయంలో కేసీఆర్‌ను కిషన్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదన్నారు. మొత్తగా ఉన్నానని తనను మాత్రమే ఆయన ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు."2029 ఏప్రిల్‌లో జమిలి ఎన్నికలు జరుగుతాయి. జమిలి ఎన్నికల్లోనే ప్రభుత్వంలో నూటికి నూరుశాతం ఫోన్ ట్యాపింగ్ లేదని రేవంత్ రెడ్డి అన్నారు. తాను ప్రజల అభిప్రాయాన్ని మాత్రమే తెలుసుకుంటానని ఆయన తెలిపారు. నాలుగు గోడల మధ్య జరిగే వ్యవహారం తనకు అవసరం లేదని వివరించారు. ఎస్ఐబీ ఫిర్యాదుతోనే కేసు దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఎస్ఐబీలో పరికరాల మాయంతోనే కేసు బయటపడిందన్నారు . కిషన్‌రెడ్డి లేఖ రాస్తే ఫోన్ ట్యాపింగ్ కేసు కూడా సీబీఐకి ఇస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌కు రాజకీయ ప్రత్యర్థులే తప్ప శత్రువులు లేరని రేవంత్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ లేఖరాసి 6 నెలవుతుందని, కేంద్రం ఇంతవరకు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోలు వ్యవహారం కేసును త్వరలోనే సీబీఐకి ఇస్తామని ఆయన వెల్లడించారు. రాబోయే పదిన్నరేళ్ల పాటు

## రక్షణ భూముల బదలాయింపు చేయండి

మొదటిపేజీ తరువాయి..

నిమజ్జనం చేశారని కేంద్ర మంత్రికి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు వివరించారు. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయి విద్యా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, పర్యావరణ చిహ్నంగా నిలపనున్నట్లు కేంద్ర మంత్రికి వివరించారు.అంతకు ముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలు, పరిపాలన అంశాలపై పార్టీ పెద్దలతో చర్చించారు. దావోస్ పర్యటన, హార్వర్డ్ శిక్షణ, మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన విషయాలను వివరించారు. రేవంత్ రెడ్డి కొందరు కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను వారి దష్టికి తీసుకెళ్తారని అధికార వర్గాలు తెలిపాయి.



పార్లమెంటుకు వెళ్లి ఎంపీలను కలిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. వరంగల్ వ ా వ ం ం న ా ం ఎయిర్‌పోర్టు పనులు త్వరగా ప్రారంభించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో నాలుగు కొత్త ఎయిర్‌పోర్టుల అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, సహాయం కోరారు. భేటీలో మామునూరు , కొత్తగూడెం, అంతర్గాం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు సంబంధించిన పలు అంశాలు చర్చకు వచ్చాయి. మామునూరు విమానాశ్రయానికి భూ సేకరణ పూర్తి కావడంతో, అవసరమైన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వినతి చేశారు. అలాగే, కొత్తగూడెం ఎయిర్‌పోర్ట్ కోసం పాల్వంచలో స్థలం గుర్తించినందున, ఆబ్‌స్ట్రక్షన్ లిమిట్ సర్వే, ఫీజిబిలిటీ స్టడీలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అంతర్గాం ఎయిర్‌పోర్ట్ కోసం ప్రత్యామ్నాయ స్థలం గుర్తించినట్లు తెలిపిన సీఎం.. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ విషయంలో అదనంగా 249.82 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికి సిద్ధంగా ఉందని సీఎం తెలియజేశారు. ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేసి, ఎయిర్‌బస్ సర్వీసులు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సిఎం వెంట ఎంపిలు కడియం కావ్య, మల్లు రవి తదితరులు ఉన్నారు.

## నాపై కేసులు పెట్టినా వెనక్కి తగ్గను

మొదటిపేజీ తరువాయి..

హరించే లేదా దేశ ఆహార భద్రతను బలహీనపరిచే ఏ వాణిజ్య ఒప్పందం అయినా అన్నదాతలకు వ్యతిరేకమే. రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వాన్ని ఆహార సరఫరాదారుల ప్రయోజనాలపై రాజీ పడనివ్వం. నిన్న(బుధవారం) నేను పార్లమెంటులో నిజం మాట్లాడాను. మీకు (ప్రభుత్వానికి) నచ్చకపోతే అది వేరే విషయం. దేశం సత్యాన్ని అర్థం చేసుకోగలదు. నేను రైతులపక్షాన నిలబడతాను. అస్సలు వెనక్కి తగ్గను. కాంగ్రెస్



అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ, నేను రైతులకు అండగా ఉంటాం. వారిని అన్యాయం జరగనివ్వమని అన్నారు. రైతులే దేశానికి పునాది అని రాహుల్ గాంధీ తెలిపారు. అమెరికాతో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా ప్రధాని మోదీ దేశంలోని పత్తి, సోయాబీన్స్, యాపిల్, పండ్ల రైతులను అమ్మేశారని ఆరోపించారు. కొన్నేళ్లుగా విదేశీయులు దేశ వ్యవసాయ మార్కెట్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, వారికి నరేంద్ర మోదీ ఈ ట్రేడ్ డీల్ ద్వారా ద్వారాలు తెరిచారని మండిపడ్డారు. ఇది నిజమని, ఈ విషయం మోదీకి కూడా తెలుసని విమర్శించారు. మోదీ తన మిత్రులైన అదానీ, అంబానీ, విదేశీ శక్తుల కోసం మొత్తం దేశ వ్యవసాయ మార్కెట్‌కు తలుపులు తెరుస్తారని ఆరోపించారు. మోదీ రైతు వ్యతిరేకి అని ఈ విషయం యావత్ దేశానికి, అన్నదాతలకు తెలుసని పేర్కొన్నారు.విదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు భారత మార్కెట్ ద్వారాలు తెరవడం దేశ ఆహార భద్రత, రైతుల జీవనోపాధిపై చేసిన ప్రత్యక్ష దాడిగా రాహుల్ అభివర్ణించారు. పత్తి, సోయాబీన్స్, జొన్నలు, పండ్ల రైతులు ఇప్పటికే ప్రమాదంలో ఉన్నారన్నారు. దేశంలోని 99.5 శాతం మంది పేద, సన్నకారు రైతులే ఉన్నారని వెల్లడించారు. వారు పండించే పంటలకు మద్దతు ధర ఉండదని, సబ్సిడీలు కూడా అందవని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. అమెరికాలో వ్యవసాయం యంత్రాలను ఉపయోగించి చేస్తారని, వారికి ప్రభుత్వం భారీ సబ్సిడీలను అందిస్తుందన్నారు.

## మౌనమవుతున్న మాతృత్వపు మధుర గీతం

### జోలపాట

ఒకప్పుడు ప్రతి ఇంట్లోనూ సాయంత్రం వేళ లేదా మధ్యాహ్నం వేళ వినపడే ఏకైక సంగీతం "జోలపాట".

ఉయ్యాల ఊగుతుంటే, ఆ ఊపుకు అనుగుణంగా అమ్మ గొంతు నుండి వచ్చే "జో.. అచ్యుతానంద జోజో ముకుంద" లేదా "లాలి లాలి అనుచు" అనే పదాలు పసిబిడ్డకు పరమౌషధంగా పనిచేసేవి

జోలపాట కేవలం పాట కాదు, ఒక అనుబంధం జోలపాట అంటే కేవలం శబ్దం కాదు; అది తల్లికి, బిడ్డకు మధ్య ఉండే అదృశ్య వారధి.స్పర్శ మరియు స్వరం: బిడ్డ ఉయ్యాలలో ఉన్నా, అమ్మ పాడుతున్న పాట ఆ బిడ్డకు "నేను నీ పక్కనే ఉన్నాను" అనే భరోసానిస్తుంది.మానసిక ప్రశాంతత: శాస్త్రీయంగా చూస్తే, తల్లి పాడే లాలిపాటలోని లయ బిడ్డ హృదయ స్పందనను క్రమబద్ధం చేస్తుంది. ఆ 'లో.. లో..' అనే నాదం బిడ్డను ఒత్తిడి లేని ప్రపంచంలోకి తీసుకెళ్తుంది.ఎందుకు కనుమరుగవుతోంది?
నేటి ఆధునిక కాలంలో జోలపాట వినిపించకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి.డిజిటల్ జోలలు: ఇప్పుడు అమ్మ పాడటం లేదు, స్మార్ట్‌ఫోన్‌లో యూట్యూబ్ లేదా మ్యూజిక్ యాప్స్ జోలపాటలు పాడుతున్నాయి.యాంత్రికమైన సంగీతం వినిపిస్తోందే తప్ప, అందులో తల్లి గొంతులోని ఆర్ద్రత ఉండటం లేదు.విభక్త కుటుంబాలు ఒకప్పుడు అమ్మమ్మలు,నానమ్మలు కథలు చెబుతూ, పాటలు పాడుతూ పిల్లలను నిద్రపుచ్చేవారు. ఇప్పుడు ఆ ఆత్మీయతకు సమయం లేని పరిస్థితి.ఉరుకుల పరుగుల జీవితం:ఉద్యోగ బాధ్యతలు, పని ఒత్తిడి వల్ల తల్లిదండ్రులు బిడ్డను త్వరగా నిద్రపుచ్చడానికి షార్ట్‌కట్ మార్గాలను వెతుకుతున్నారు.ఆ మాధుర్యం మళ్ళీ వస్తుందా?
మళ్ళీ రావాలంటే మనం స్పృహతో కొన్ని మార్పులు చేసుకోవాలి.స్వరం కలపాలి: పాట రాకపోయినా పర్వాలేదు, కేవలం బిడ్డ తల నిమురుతూ మనం చేసే ఆ చిన్న శబ్దం కూడా వాళ్లకు ఎంతో శక్తినిస్తుంది.సంస్కృతిని కాపాడుకోవడం జోలపాటలు కేవలం నిద్రపుచ్చడానికే కాదు,మన భాషను,సంప్రదాయాన్ని బిడ్డకు తల్లి పాలు పట్టించినట్టుగా పట్టించడానికి ఉపయోగపడతాయి.టెక్నాలజీ ఎన్ని వింతలు చేసినా, ఒక ప్రాణం నిద్రపోవడానికి అమ్మ గుండె చప్పుడు, ఆ నోటి నుంచి వచ్చే 'లాలి' పాటను ఏదీ భర్తీ చేయలేదు. ఆ పాత రోజులు మళ్ళీ రావాలంటే, రేపటి తరం తల్లులు తమ బిడ్డల కోసం గొంతు విప్పాలి. ఆ 'జోల' పాట మళ్ళీ ప్రతి ఇంటా ప్రతిధ్వనించాలి.

**ప్రజా జ్యోతి దినపత్రిక**
**ఖమ్మం జిల్లా బ్యూరో**
**అంతోటి శ్రీనివాస్**

## పంచాయితీలకు మరో రూ.387 కోట్లు విడుదల

మొదటిపేజీ తరువాయి..

సుమారు రూ. 3,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తి చేసి, కేంద్రం కోరిన సమాచారాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ సమర్పించింది. ఇందుకు అనుగుణంగా విడతలవారీగా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇంకా సుమారు రూ. 2,400 కోట్లు విడుదల కావాల్సి ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

## నాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు

### నేనెప్పుడూ మహదేవప్పకు ఫోన్ చేయలేదు
### మహదేవప్ప ఆత్మహత్యపై మంత్రి వాకిటి

హైదరాబాద్,ఫిబ్రవరి 12(ప్రజాజ్యోతి): మక్తల్ మున్సిపాలిటీలో 6వ వార్డు బీజేపీ అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్యపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. మహదేవప్ప ఆత్మహత్యతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలు రుజువైతే తాను దేనికైనా సిద్ధమని అన్నారు.



వ ం ఎ ా దే వ ఎ ్ర న ం బెదిరించినట్లుగా జరిగిన ప్రచారంపై మంత్రి స్పందించారు. బీజేపీ అభ్యర్థికి తాను ఎప్పుడూ ఫోన్ చేయలేదని స్పష్టం చేశారు. తన ఫోన్ కాల్ డేటాను పరిశీలించవచ్చని అన్నారు. పోస్టుమార్టం నివేదిక తర్వాత వాస్తవాలు వెలుగు చూస్తాయని అన్నారు. మహదేవప్ప ఆత్మహత్య కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందని అన్నారు. ఎన్నికల భయంతోనే మరణించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారని వివరించారు. కాగా, మహదేవప్ప ఆత్మహత్యకు సంబంధించి ఆయన భార్య సత్యమ్మ పోలీసులకు ఇచ్చిన లేఖ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తనకు ఎవరూ ఓటు వేయరనే భయంతో తన భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె పోలీసులకు లేఖ ఇచ్చారు. ఓడిపోతాననే భయంతో క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967